TIMES OF VARTHA (19-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/19/2025 8:43 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ బుధవారం, 19 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 225 పేజీలు 09 వెల : 6/-


## ఆధార్‌తో ఓటర్‌కార్డు లింక్!

- కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన
- కేంద్ర హోంశాఖ,సమాచారశాఖలతో ఎన్నికల కమిషన్ భేటీ
- రాజ్యాంగంలోని 326 అధికరణ, ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని నిబంధనల మేరకు నిర్ణయం
- త్వరలో సాంకేతిక నిపుణులతో సంప్రదింపులు




న్యూఢిల్లీ : విశిష్ట గుర్తింపు సంఖ్య గల కార్డు ఆధార్‌తో వోటర్ కార్డు అనుసంధానానికి ఎన్నికల కమిషన్ (ఇసి) మొగ్గు చూపింది. ప్రస్తుత చట్టం, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఆధార్‌తో వోటర్ కార్డును అనుసంధానిస్తామని ఇసి మంగళవారం ప్రకటించింది. ఈ ప్రక్రియ నిమిత్తం యుఐడిఎఐ, దానిని పుణులతో సాంకేతికపరమైన సంప్రదింపులను 'త్వరలో ప్రారంభించగలం' అని ఇసి తెలియజేసింది. వోటర్ కార్డు, ఆధార్ అనుసంధానం విషయమై ఇసి మంగళవారం కేంద్ర హోమ్ కార్యదర్శి, (న్యాయ మంత్రిత్వశాఖలోని) శాసన వ్యవహారాల కార్యదరి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కార్యదర్శి, యుఐడిఎ ఐ సిఇఒలతో సమావేశం నిర్వహించింది. వోటింగ్ హక్కులు భారత పౌరునికి మాత్రమే మంజూరు చే స్తుండగా, రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకా రం ఆధార్ ఒక వ్యక్తి గుర్తింపును నిర్ధారిస్తుందని ఇసి ఒక ప్రకటనలో తెలియజేసింది. 'అందువల్ల రాజ్యాంగం 326 అధికరణం, 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనల ప్రకారం, (2023 నాటి) సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఆధార్‌తో వోటర్ ఫోటో గుర్తింపు కార్డు (ఎపిక్)ను అనుసంధానించాలని నిర్ణయించడమైంది' అని ఇసి వివరించింది. తదనుగుణంగా యుఐడిఎఐ, ఇసి సాంకేతిక నిపుణుల మధ్య సాంకేతికపరమైన సంప్రదింపులు 'త్వరలో ప్రారంభం కానున్నాయి' అని ఇసి తెలియజేసింది. ఆధార్ డేటాబేస్‌తో వోటర్ల జాబితాల ఐచ్ఛిక అనుసంధానాన్ని చట్టం అనుమతిస్తున్నది. కాగా, ఆధార్ వోటర్ కార్డు అనుసంధానం ప్రక్రియకు ఎటువంటి లక్ష్యాన్ని లేదా కాలపరిమితులను నిర్దేశించలేదని ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. తమ ఆధార్ వివరాలను వోటర్ల జాబితాతో అనుసంధానం చేయనివారి పేర్లను వోటర్ల జాబితాల్లో నుంచి తొలగించడం జరగదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎన్నికల శాసనాలు (సవరణ) చట్టం 2021 ద్వారార సవరించిన ప్రకారం 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 23 కింద ఐచ్ఛికంగా గుర్తింపును నిర్ధారించేందుకు ఆధార్ కార్డు చూపాలని ప్రస్తుత లేదా రాబోయే వోటర్‌ను వోటర్ల నమోదు అధికారులు కోరడానికి వీలు కల్పిస్తోంది.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

- బిల్లుకు అసెంబ్లీ ఉభయసభల ఆమోదం
- ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సభ్యులు
- చెప్పాం.. చేసి చూపించాం.. చరిత్రాత్మకం : సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో ఎస్సీలను మూడు గ్రూపులుగా వర్గీకరించిన ప్రభుత్వం.. ఆ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించింది. ఇందుకు సంబంధించి సోమవారం మంత్రి దామోదర రాజనర్సింహ ప్రవేశపెట్టిన 'తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు (రిజర్వేషన్ల హేతు బద్ధీకరణ) బిల్లు-2025'ను మంగళవారం అసెంబ్లీ ఉభయసభలు ఆమోదించాయి. దీనిపై శాసనసభ, శాసనమండలిలో చర్చించిన అనంతరం సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభలో జరిగిన చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను ప్రకటిస్తున్నందుకు గర్వంగా భావిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ పోరాటంలా.. ఎస్సీ వర్గీకరణ పోరాటం సైతం 30 ఏళ్లుగా సంక్లిష్టంగా మారుతూ వచ్చిందని, అనేక ఆటుపోట్లు, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొందని అన్నారు. ఈ సమస్యకు సభ పరిష్కారం చూపడం చరిత్రాత్మకమైన సందర్భమని, ఇది వ్యక్తిగతంగా తన మనసుకు దగ్గరగా ఉన్న అంశమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సోనియాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించినట్టుగా.. నేడు ఎస్సీ వర్గీకరణను ప్రకటించామన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకటించిన గంటలోపే.. తమ ప్రభుత్వం విధానాన్ని స్పష్టంగా ప్రకటించిందని గుర్తుచేశారు. ఇందుకు పార్టీలకతీతంగా మద్దతు పలికారంటూ ధన్యవాదాలు తెలిపారు. "జడ్పీటీసీ నుంచి సీఎం వరకు నాకు ప్రతి అడుగులో సంపూర్ణ మద్దతు పలికిన వర్గాలివి. శాశ్వతమైన పరిష్కారం చూపించాలన్న ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నాం. వర్గీకరణ చేయాలి, చట్టం చేయాలని వైఎస్సార్ ఇదే సభలో తీర్మానం చేశారు. 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించగా.. 2008 మే నెలలో కేంద్రానికి నివేదిక అందించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్-341లో సవరణలు చేయడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని పార్లమెంటులో ఆమోదించవచ్చని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. కానీ, వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చింది. దళితులకు పెద్దపీట వేస్తూ వచ్చిన పార్టీ కాంగ్రెస్. అనేక రాష్ట్రాల్లో ముఖ్య మంత్రులుగా దళితులను నియమించిన పార్టీ. అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని 2018

మిగతా 5లో..

## దద్దరిల్లిన లోక్‌సభ



### కుంభమేళా తొక్కిసలాట ప్రస్తావన లేకుండా మోడీ ప్రకటన

### ప్రతిపక్షాల ఆందోళన.. పలుమార్లు సభ వాయిదా

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రకటనలో కుంభమేళా తొక్కిసలాట లేక పోవడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. దీనిపై ఆందోళనకు దిగాయి. దీంతో ప్రతిపక్షాల ఆందోళనతో లోక్‌సభ దద్దరిల్లింది. సభ పలుమార్లు వాయిదా పడింది. మంగళవారం లోక్‌సభలో కుంభమేళాపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన చేశారు. కుంభమేళా దేశ చరిత్రలో ఒక మైలురాయి అని, దండి మార్చ్ లాగానే ఇది దేశాన్ని ఏకం చేసిందని పేర్కొన్నారు. అయితే కుంభమేళాకు సంబంధించిన విషాదాల గురించి కూడా ప్రధాని మాట్లాడాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రధాని ప్రకటనకు స్పందించేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనుమతి కోరగా స్పీకర్ ఓం బిర్లా అనుమతివ్వలేదు. దీంతో కుంభమేళా సంబంధిత విషాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళ్లర్పించడాని కి కూడా ప్రధాని సిద్ధంగా లేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. కుంభమేళాతో సంబంధమున్న విషాదాల గురించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వైఖరిపై ప్రతిపక్షాలు తీవ్ర నిరసన తెలిపాయి. ప్రతిపక్ష సభ్యులు శాంతించాలని స్పీకర్ పదే పదే కోరినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో సభా కార్యకలాపాలు మధ్యాహ్నం వరకు వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం ప్రారంభమైన సభలోనూ ప్రతిపక్షాలు ఆందోళన కొనసాగించాయి. సభ ప్రారంభమైన కొద్ది సేపటికే బుధ వారానికి వాయిదా పడింది. జనవరి 29న ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో అధికారిక లెక్కల ప్రకారం 30 మంది మరణించారు. ఫిబ్రవరి 18న న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తులకు కేంద్ర ప్రభుత్వం, యూపీ ప్రభుత్వ నిర్వహణ లోపమే కారణమని ప్రతిపక్షం ఆరోపించింది. అయితే, కుంభమేళా గొప్ప విజయం గురించి లోక్‌సభలో ప్రకటన చేసిన ప్రధాని, విషాదాలు, మరణాల గురించి ఎలాంటి ప్రస్తావన చేయలేదు.

### కేరళలో ఆశాలకు అధిక ప్రాధాన్యత

కేరళలో ఆశాలకు అక్కడి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని బీహార్‌కు చెందిన ఆర్‌జేడీ ఎంపీ మనోజ్ కుమార్ ఝా అన్నారు. రాజ్యసభలో జీరో అవర్‌లో ఆయన ఈ అంశాలను లేవనెత్తారు. దీనికి అనుబంధంగా సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ మరిన్ని అంశాలను లేవనెత్తారు. కేరళ ఆశా వర్కర్లకు ఎక్కువ గౌరవ వేతనం చెల్లిస్తోందని మనోజ్ కుమార్ ఝా చేసిన ప్రకటన వాస్తవం కాదా? ఎల్‌డీఎఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకం గా వాస్తవాలను వక్రీకరించడానికి కాంగ్రెస్, బీజేపీ చేతులు కలపడం వాస్తవం కాదా? "కాంగ్రెస్ ఢిల్లీకి వచ్చి బీజేపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేయగలదా?" అనే ప్రశ్నలను జాన్ బ్రిట్టాస్ లేవనెత్తారు.

### రూ.15.69 లక్షల కోట్లు రుణం తీసుకోనున్న కేంద్రం

2025-2026 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.15.69 లక్షల కోట్ల రుణం తీసుకుంటుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇందులో 73.6 శాతం మార్కెట్ నుంచి అప్పుగా తీసుకోనుండగా, ప్రభుత్వ సెక్యూరిటీలు, ట్రెజరీ బిల్లుల ద్వారా రుణాలు తీసుకుంటున్నట్టు ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎంపీ వి. శివదాసన్ కు ఇచ్చిన సమాధానంలో తెలియజేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు వనరులను సేకరించే మార్గాలను అడ్డుకోవడానికి అన్ని రకాల ఉపాయాలను ప్రయత్నిస్తున్న కేంద్ర ప్రభుత్వం, ప్రతి సంవత్సరం లక్షల కోట్ల రూపాయల అప్పు చేస్తోంది. ఆరోగ్యం, విద్య వంటి రంగాలలో రాష్ట్రాలు భారీగా పెట్టుబడులు పెట్టకుండా నిరోధించే తన వైఖరిని కేంద్ర ప్రభుత్వం సరిదిద్దుకోవాలని వి. శివదాసన్ డిమాండ్ చేశారు.

## అలాంటి వాళ్ల ట్రాప్‌లో పడొద్దు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పార్టీ ఎ ప్పుడూ బిసిలకు అండగా ఉంటుందని, పిసిసి అధ్యక్షుడిగా పనిచేసిన వారిలో ఎక్కువ మంది బిసి లే ఉన్నారని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కులగణన సర్వే అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిదని, ఈ కులగణన పునాదిదని, ముందు దానిని అమలు చేసుకొని తరువాత అవసరాన్ని బ ట్టి సవరణలు చేసుకోవచ్చని ముఖ్యమంత్రి పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిసి సంఘా లు మంగళవారం ధన్యవాదాలు తెలిపాయి. బిసి రిజర్వేషన్ బిల్లులకు సోమవారం శాసనసభ ఆ మోదం తెలిపిన నేపథ్యంలో మంగళవారం అసెంబ్లీలో పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, ప్రకాశ్‌గౌడ్, ఆది శ్రీనివాస్, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, దాసు సురేష్, రిటైర్డ్ ఐఎఎస్ కమిషనర్ చిరంజీవులు, గౌడ సంఘం నాయకులు, బాలరాజు గౌడ్ తదితరులు సిఎం ను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వారితో మాట్లాడుతూ గత ప్ర భుత్వం మాదిరిగా కులగణన సర్వే రిపోర్టును తాము లాకర్‌లో దాచుకోలేదని అన్నారు. తాము చాలా పకడ్బందీగా కులగణన సర్వే చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కొంతమంది దుర్బుద్ధి ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కులగణన నిర్వహించి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని, దానిని అమలు చేస్తామని ఆయన అన్నారు. ఈ నెల 22న ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్ కు రాహుల్ గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సిఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, ఆ బాధ్యతను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చూస్తారని ఆయన పేర్కొ న్నారు. ఢిల్లీలో జరిగే బిసి సంఘాల మీటింగ్‌లో రిజర్వేషన్లు పెంపు, జనగణనలో కులగణన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని ఆయన సూచించారు. మనం ఒత్తిడి చేయకుంటే బిజెపి కులగణన చేపట్టబోదని ఆయన పేర్కొన్నారు. బిసి కుల గణను కార్యాచరణలో పెట్టేలా చేసిన ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని సిఎం కోరారు. అది సూర్యాపేటలోనా లేక పరేడ్ గ్రౌండ్‌లోనా అన్నది త్వరలోనే నిర్ణయిస్తామని బిసి సంఘాల నేతలతో ఆయన చెప్పారు.

డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం :%ఈ బిల్లులో, సర్వేలో తాము కూడా భాగస్వాములు కావడం తమకు గర్వకారణమని, దీనిని బిసి సోదరులు అర్థం చేసుకోవాలని సిఎం రేవంత్ తెలిపారు. దీనిని తప్పుపడితే నష్టపోయేది బిసి సోదరులేనని, కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశామని సిఎం రేవంత్ అన్నారు. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నామని ఆయన తెలిపారు. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదని, జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుందని ఆయన పేర్కొన్నారు. మండల్ కమిషన్ కూడా బిసిల లెక్క 52 శాతం అని తేల్చింది, కానీ, మేం కులసర్వే ద్వారా బిసిల లెక్క 56.36 శాతంగా తేల్చామని, లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలను వాయిదా వేశామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

TIMES OF VARTHA (19-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/19/2025 8:43 AM Page 2

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## చక్రేశ్వర శివాలయంలో హుండీ లెక్కింపు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని చక్రేశ్వరం శివాలయంలో హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. భక్తులు 3,02,990 రూపాయలు హుండీ లో వేశారు.హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకురాలు కమల, కార్యనిర్వాహణ అధికారి రాములు, ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ,మహేష్ శర్మ,ఆలయ కమిటీ అధ్యక్షుడు హరికాంత్ చారి,ధర్మకర్తలు లక్ష్మణ్, భూమేష్,విష్ణు సహస్రనామ పారాయణ దారులు, వాసవి కన్యక పరమేశ్వరి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులకు ఉచిత వైద్య సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వం, రెడ్ క్రాస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధుల కోసం డిచ్పల్లి మండలం రాంపూర్ లో వృద్ధాశ్రమం అందుబాటులోకి తేవడం జరిగిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అనాథ వృద్ధులను గమనిస్తే రాంపూర్ లో నూతనంగా ప్రారంభించబడిన వృద్ధాశ్రమంలో చేర్పించాలని సూచించారు. ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, అందుబాటులో ఉంటే ఆరోగ్య సంబంధిత ఫైల్,సంబంధిత గ్రామపంచాయతీ నుంచి అనాథ వృద్ధులే అని ధ్రువీకరణ పత్రము, వృద్ధులను వృద్ధాశ్రమంలో చేర్పించే వారి పూర్తి వివరాలు, మొబైల్ నెంబర్ తో దరఖాస్తు చేయవచ్చని అన్నారు. వృద్ధాశ్రమంలో




చేరే వారు 60 సంవత్సరాలు పైబడి, స్వస్థతతో ఉండి వారి పనులు వారు చేసుకునే విధంగా ఉండాలన్నారు. పై వివరములతో జిల్లా వృద్ధుల, శిశు సంక్షేమ అధికారి గారి కార్యాలయం లో గాని, రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయం, ఖలీల్ వాడిలో లేదా రాంపూర్ లోని ఓల్డ్ ఏజ్ హోమ్ ను సంప్రదించి వృద్ధులను ఆశ్రమంలో చేర్పించవచ్చని అన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ 9849933300, రెడ్ క్రాస్ పి ఆర్ ఓ 8688887004,ఓల్డ్ ఏజ్ హోమ్ కో ఆర్డినేటర్ 9618844461 లను సంప్ర దించవచ్చని వివరించారు. కాగా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నిజామాబాదు శాఖ భవనంలో తలసీమియా వ్యాధి రక్త మార్పిడికి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రక్త మార్పిడి చేయబడుతుందని, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఐదు సంవత్సరాల వయసు దాటిన తలసేమియా బాధితులు ఉచిత వైద్య సేవలు పొందేందుకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరి అన్నారు. ఐదేళ్ల లోపు బాలలకు సంబంధించి వాళ్ళ పేరెంట్స్ రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒక రోజు ముందు ఫోన్ చేసి బుకింగ్ చేసుకోవాలనీ, ప్రస్తుతం మంగళ, గురు, శనివారాల్లో రక్త మార్పిడి ఉంటుందని సూచించారు. బాధితుల సంఖ్య పెరిగినప్పుడు ప్రతిరోజు ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి స్వచ్ఛంద రక్త దాన శిబిరాలు విరివిగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

## నర్సయ్య కు సేవా వైభవ రత్న...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ బోధన్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త మాశెట్టి నర్సయ్య వాసవి సేవ వ్యాపార వైభవ రత్న అవార్డును అందుకున్నారు. సర్ సివి రామన్ అకాడమీ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు. మాశెట్టి నర్సయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డును అందజేశారు. హైదరాబాదులో హరిహర కళాభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. వ్యాపారంతో పాటు వాసవి క్లబ్, లైన్స్ క్లబ్ లలో పలు సేవా కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు. ఆయన సేవలకు గుర్తింపుగా పలు అవార్డులు సైతం దక్కాయి.లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సేవా సభ్యుడిగా విశేష సేవలు అందించిన ఘనత మాశెట్టి నర్సయ్య కుంది.ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన ఆయన బోధన్ లో వివిధ హోదాల్లో పనిచేయడం ద్వారా తనకంటూ సుస్థిరం చేసుకున్నారు. ఆర్థికంగా బాగా వెనుకబడిన 30 కుటుంబాలకు చెందిన వారిలో వివాహానికి అన్ని ఖర్చులు తానే భరించి వివాహాలు చేయించారు.ఆయన సేవలు గుర్తించి సివి రామన్ అకాడమీ ఉగాది సంబరాల సందర్భంగా వాసవీ సేవా వ్యాపార వైభవరత్న అవార్డును ఇచ్చి సత్కరించింది

## పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పుపై ఆగ్రహించిన ఆర్యవైశ్యులు





కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ఆర్యవైశ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పుపై ఇందూరు ఆర్య వైశ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించిన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పును ఖండిస్తూ ఇందూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘ అనుబంధ సంస్థలు, గల్లీ సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పట్టణ సంఘం నాయకులు మాట్లాడుతు తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం అంటే యావత్ ఆర్యవైశ్య సమాజాన్ని అవమానించడమే అవుతుందన్నారు. పొట్టి శ్రీరాములు ఒక కులానికో, ప్రాంతానికో చెందిన నాయకుడు కాదని, జాతీయ నాయకునిగా స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఓ శక్తి అన్నారు. అలాంటి మహనీయుని పేరు తొలగించడం అంటే స్వాతంత్ర సమరయోధులను అవమానించినట్లే అవుతుందన్నారు. సురవరం ప్రతాపరెడ్డి గొప్ప నాయకుడని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలం ద్వారా ప్రజలను చైతన్యం చేసిన సురవరం పేరు తెలంగాణ ఉద్యమానికి ఉపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీకి పెడితే చిరస్థాయిగా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తెలుగు యూనివర్సిటీ పేరు మార్పు అవివేకపు చర్యను వెనకకు తీసుకోపోతే రాబోయే రోజుల్లో మా ఉద్యమన్ని ఉధృతం చేసి ఆర్యవైశ్యుల అగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం బలి అవుతుందని హెచ్చరించారు. పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్పు పై అసెంబ్లీలో వ్యతిరేకించి ప్రభుత్వం పునరాలోచన చేయాలనీ డిమాండ్ చేసిన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణకు మద్దతు ప్రకటించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్, ఆగమయ్య గజవాడ, పార్శి రాజేందర్, యంసాని రవీందర్, యెర్రం వేణుగోపాల్, చెన్న గంగారత్నం, దేవత చందు, గరిపల్లి ప్రవీణ్, శివనూరి భాస్కర్, వివిధ ఆర్యవైశ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బార్థాన్ కార్మికుల కూలీ రేట్లను వెంటనే పెంచాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బార్థాన్ కార్మికుల కూలి రేట్లు వెంటనే పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో శ్రద్ధానంద్ గంజిలో గేటు వద్ద వార్థాన్ కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ బార్థాన్ కార్మికులకు కూలిరేట్లను పెంచాలని గత మూడు సంవత్సరాలుగా జరిగిన ఒప్పందం ఇస్తున్నామని అసోసియేషన్ నాయకులు చెప్తున్నారు.పెరుగుతున్న నిత్య వసర వస్తువుల ధరలకు అనుగుణంగా బార్ధన్ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. బార్థాన్ కార్మికులు కూలి రేట్లు పెంచమంటే పెంచకుండా బాల కార్మికులతో పనులను అధికారులు పట్టించుకోని బాల కార్మికులతో పని చేపించుకుంటున్న యజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని, ఆ దుకాణాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం లేబర్ కార్యాలయం వద్ద లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అంద జేశారు. ఇందులో భాగంగా పలు డిమాండ్లు చేశారు. హమాలి చేయడానికి బెండలకు 10 రూపాయలు ఇవ్వాలని,చిన్న బార్ధన్ హమాలీ బెండలకు 9 రూపాయలు ఇవ్వాలని, బార్ధన్ కార్మికులకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూని యన్ జిల్లా అధ్యక్షుడు రాములు, జిల్లా కార్యదర్శి ఇమామ్, మేకులు విజయ్,గంగా ధర్, రాజు,ేకధరమ్మ, విజయ, సురేష్, అబ్దుల్, గంగాధర్, భారతి భాయ్, కరుణ భాయ్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దాపూర్ లో ట్రాక్టర్ యజమానుల నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం మంజీరా పరివాహక ప్రాంతం సిద్ధాపూర్ నుంచి ప్రభుత్వం ఇసుక అనుమతి ఇస్తుంది. ఇసుక అనుమతి ఇచ్చిన రోజు వందల కొద్దీ ట్రాక్టర్లు వస్తున్నాయని,పక్క మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వస్తున్నాయని మంగళవారం మూడు గ్రామాల ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్లను నిలిపివేసి నిరసన తెలిపారు.ఇతర మండలాల నుండి పెద్ద ఎత్తున ట్రాక్టర్లు రావడంతో స్థానికులకు ట్రిప్పులు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇతర ప్రాంతాల ట్రాక్టర్లు రానివ్వకుండా చూడాలన్నారు.

## మారుతి మందిర హుండీ లెక్కింపు.



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని నర్సీ రోడ్డులో గల మారుతి మందిరం హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కించారు . భక్తులు రూ.30,660 రూపాయలు హుండీ లో వేశారు.హుండీ లెక్కింపులో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకురాలు కమల,కార్యనిర్వాహణ అధికారి రాములు, ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ శర్మ,ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండేడి శంకర్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ బిఓడిలో భాగంగా బ్యాంకాక్ పటాయాకు రోటరీ జెమ్స్



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

ఇంటర్నేషనల్ బీఓడిలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ బృందం బ్యాంకాక్ పటాయాకు బయలుదేరింది.ఈ కార్యక్రమంలో పటాయా రోటరీ క్లబ్ మెరిన్, రోటరీ క్లబ్ జెమ్స్ నిజామాబాద్ ఇరువురి మధ్య పలు అంశాలపై చర్చించారు.ఇందులో భాగంగా రోటరీ క్లబ్ పటాయా మెరీనా వారు మన డిస్టిక్ట్ కు విచ్చేసి అనాథ పిల్లలకు, సర్వీస్ ఓరియంటెడ్ ప్రాజెక్టులు నిర్వహిస్తామని వారు అంగీకరించారు. నికి అనుగుణంగా జెమ్స్ బృందం పట్టాయా రోటరీ క్లబ్ మెరిన్ వెళ్లి అక్కడ కూడా అనాథ పిల్లలు,వివిధ రకములైన సర్వీస్ ఓరియంటెడ్ ప్రాజెక్టులు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ పటాయా మెరిన్ మరియు రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో కూడా ఫ్లాగ్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం ఘనంగా స్థానిక హెూటల్ ఎమ్ కాస లో ని. ఈ కార్యక్రమంలో పటాయ రోటరీ క్లబ్ మేరిన్ ,సెక్రటరీ, మాజీ అధ్యక్షులు హాజరయ్యారు. కాబోయే అధ్యక్షుడు,మాజీ అధ్యక్షులు తమ బిఓడి నుంచి 22 మంది సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకొని సోమవారం ఉదయం తిరిగి నిజామాబాద్ కు చేరుకున్నారు.

## ఎమ్మెల్సీ పదవిని సైతం త్రుణప్రాయంగా వదిలేసిన నాయకుడు ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### ఆయన గురించి మాట్లాడే హక్కు అర్హత దినేష్ కు లేదు

### రాజకీయ గురువులను మోసం చేసిన చరిత్ర దినేష్ ది

### విలేకరుల సమావేశంలో పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



గతంలో పార్టీ అధికారంలో ఉండగా తాను ఎమ్మెల్సీగా వ్యవహరిస్తూ అంతటి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన అసలు సిసలైన నాయకుడు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అని నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని విమర్శిస్తూ వ్యాఖ్యానించిన దాన్ని ఖండిస్తూ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ గురువులు మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేసిన వ్యక్తి దినేష్ కులచారి అని పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నో అవకతవకలకు పాల్పడిన దినేష్ ను రెండు సంవత్సరాల తర్వాత రెన్యువల్ చేయకుండా అప్పటి ఎమ్మెల్యే బాజిరెడ్డి నిలిపివేశారని గుర్తు చేశారు. రాజకీయ ఓనమాలు నేర్పిన మండల వెంకటేశ్వరరావును, ఏఎంసి పదవి కట్టబెట్టిన బాజిరెడ్డి గోవర్ధన్ లను మోసం చేశారని ఆరోపించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాత్రం 20 సంవత్సరాలు ఉద్యమంలో పని చేశారని గుర్తు చేశారు. గతంలో తాను ఎమ్మెల్సీ పదవిని సైతం రుణపాయంగా వదిలిపెట్టిన గొప్ప నాయకుడు భూపతిరెడ్డి అని తెలిపారు. ఉద్యమంలో తన ఆస్తులను అమ్ముకొని ఎంతో సేవ చేశారని అలాంటి గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే భూపతి రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని హెచ్చరించారు. రాజకీయ హోదాలో ఉండి అమర్యాదగా ప్రవర్తించి మాట్లాడడం సరికాదని హెచ్చరించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విమర్శ చేయడం సహజమే అయినప్పటికీ దినేష్ మాట్లాడే భాష తీరు సరిగా లేదన్నారు. ఇటుక బట్టీల ఎమ్మెల్యే అని మాట్లాడడం తన హోదాకే మచ్చ తెచ్చే విధంగా దిగజారుడు మాటలు మాట్లాడడం సరికాదన్నారు. అయితే బిజెపి నాయకులు మాత్రం సమాజంలో మతకల్లులాలు సృష్టించేలా చేస్తున్నారని ఆరోపించారు. అన్ని కులాలు అన్ని మతాలను ఒకేలా చూసే కాంగ్రెస్ పార్టీ మాది అని గుర్తు. భారతీయ జనతా పార్టీ గెలిచిన పది సంవత్సరాలలో జిల్లాకు ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రజలను తప్పుడు దోమ పట్టిస్తున్న బిజెపికి తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.విమర్శించి మాట్లాడితే పెద్ద లీడర్ అయిపోతా అనుకోవడం కల.. అమృతపూర్ గంగాధర్ అనంతరం డిచ్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండి పెద్ద చిన్న మర్యాద లేకుండా నోటికి వచ్చినట్టు విమర్శించి మాట్లాడితే పెద్ద లీడర్ ను అయిపోతా అనుకోవడం అది కలలో కూడా జరగదని, గతంలో జెడ్పిటిసిగా గెలిచిన సొంత గ్రామానికి దినేష్ ఏం చేశారని ప్రశ్నించారు. వయసుకు మించి మాట్లాడడం సమంజసం కాదని సూచించారు. అభివృద్ధి ప్రధాన అజెండాగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పనిచేస్తున్నారని రూరల్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామ గ్రామానికి నిధులు కేటాయించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా సుమారు 300 కోట్ల రూపాయలతో రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో శంకుస్థాపనలు చేస్తూ గ్రామ గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై తప్పుడు ఆరోపణలు చేస్తూ విమర్శించడం తగదు అన్నారు. దినేష్ కులచారి ఖబర్దార్... నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని.. గ్రామ గ్రామాల అడ్డుకొని తరిమి కొడతారని హెచ్చరించారు. ఎంపీ అరవింద్ పుణ్యమా అని జిల్లా అధ్యక్ష పదవి వచ్చింది కానీ ఎమ్మెల్యే అయినట్లు పగటి కలలు కంటున్నావని, ఆ కలలు కళ్ళలు అవుతాయని గుర్తు చేశారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో జక్రాన్ పల్లి మండలంలోని నారాయణపేట రోడ్డులో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఆ పనుల కోసం జిల్లా కలెక్టర్ సైతం పరిశీలనకు పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారని, ఏ ఎమ్మెల్యేకైనా తన నియోజకవర్గంలో అభివృద్ధి చేసుకోవాలని ఉ ంటుంది. అందులో భాగంగానే మా ఎమ్మెల్యే ప్రతిపాదనలు పంపడం జరిగిందని దానిని తప్పుగా అర్థం చేసుకోవడం సమంజసం కాదన్నారు. మీకు చేతనైతే కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధి చేయాలి కానీ విమర్శ చేయడం మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, డిచ్పల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఇందల్వాయి మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, భోజన్న, మెట్టు సాంప్సన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజలింగం, ముల్లంగి గంగారెడ్డి, నరేందర్, యువజన నాయకులు దేశాల మహేందర్, సంతోష్ రెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త since: 2007 తెలుగు దిన పత్రిక www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
బుధవారం, 19-03-2025


# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

### జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో
### అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు.పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది.ఖరీఫ్,రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి,వచ్చే రానున్న సీజన్‌లో రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు.పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని,రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు.ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని



అన్నారు.క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ,వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు.వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు గాను అర్హత కలిగిన రైస్ మిల్లర్లకు వెంటదివెంట బ్యాంకు గ్యారంటీలను మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు.వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచిం



చారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని,సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు.వీధి వ్యాపా రులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమా వేశంలో ఆర్బీఐ ఎల్.డీ.ఓ పృథ్వీ, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# కందకర్తిలో టెన్త్ విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి/ రెంజల్

ఈనెల21నుండి టెన్త్ విద్యార్థులకు ప్రారంభం కానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని కందకుర్తి ఉర్దూ మీడియం జడ్పీహైస్కూల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పోల విట్టల్ సహకారంతో ఆర్యవైశ్య జిల్లా సహాయ కార్యదర్శి బిజ్జం నందు కుమార్ గుప్త ఆధ్వర్యంలో అట్టలను,పెన్నులను పంపిణీ చేశారు. 10వతరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు విద్యార్థులకు ఉన్నత విద్య పటిష్టంగా ఉంటేనే వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోగలరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్, నమస్తే తెలంగాణ గంగాధర్,రాములు ఎల్ఐసి, ప్రిన్సిపాల్ అబ్దుల్ కరీం,అమిన్ ఉల్లా ఖాన్,సయ్యద్ అత్తర్,సరోజిని మేడం,హసీనా బేగం, పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

### జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి
### పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించి జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారాపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాన్ని కేసీఆర్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని, విద్యార్థులు లేరనే నెపంతో వేల సంఖ్యలో ప్రభుత్వ స్కూల్స్ మూసివేశారని, నేడు ప్రభుత్వ స్కూల్స్ లో కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయని,శిథిలావస్థలో కూలిపోయే పరిస్థితిలో అనేక పాఠశాలలు ఉన్నాయని,యూనివర్సిటీలలో రిక్రూట్మెంట్ జరగడంలేదని యూనివర్సిటీలో కూడా అధిక నిధులు కేటాయించాలని,ప్రభుత్వ ఇంటర్నేషనల్ స్కూల్స్ పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను విడుదల చేయాలని,నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ, మహిళా డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియంను నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు ప్రిన్స్, రాహుల్, మహేష్, రాజు, నిఖిల్, వాసు, అక్షయ్, వంశి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...
### బాలికల రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన జైతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలు చేపట్టేలా ప్రోత్సహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ మంగళవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలన జరిపారు.గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ ఆరా తీశారు. మొత్తం 128 మందికి మంజూరు కాగా,వారిలో 25 మంది ఇళ్ల నిర్మాణాలను చేపట్టారని అధికారులు తెలిపారు. మిగితా లబ్ధిదారులు కూడా సత్వరమే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని



లబ్ధిదారులుగా గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. లబ్ధిదారులు అందరూ సకాలంలో నిర్మాణ పనులు చేపట్టి ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు.అనంతరం కలెక్టర్ ఎడపల్లి మండల కేంద్రం శివారులోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా తనిఖీచేశారు.పాఠశాలలో కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూంలను సందర్శించి బియ్యం, కూర గాయలు, పప్పు దినుసులు, వంట నూనె, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. కొత్త బియ్యం కావడం వల్ల వండిన



అన్నం మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, నాణ్యమైన బియ్యం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కాగా, విద్యార్థినులకు మాంసాహారంతో కూడిన భోజనం అందించాల్సినపుడు చికెన్‌కు బదులుగా మటన్ పెడుతున్నామని ప్రిన్సిపాల్ గంగాశంకర్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సత్య నారాయణ, ఎడపల్లి తహసీల్దార్ దన్వాల్, ఎంపీడీఓ శంకర్, ఎంపిఓ మన్మోహన్ శాస్త్రి, సెక్రటరీ నాగేష్, తదితరులు ఉన్నారు.

# ఎడపల్లి మండలంలో మళ్ళీ చిరుత కలకలం...

### చిరుత ఆనవాళ్ళ కోసం ఫారెస్ట్ అధికారుల అన్వేషణ
### రెండు చోట్ల కనబడిన చిరుత.. ఆందోళనలో ప్రజలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి







ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో సోమవారం రాత్రి కొందరికి ఓచిరుత కనబడిందనే సమాచారంతో ప్రజల్లో ఆందోళన మొదలయింది. స్థానికుల సమాచారంతో మంగళవారం అటవీశాఖ అధికారులు చిరుత పులి సంచరించిన ఆనవాళ్ళ కోసం రాణాకలాన్, జాన్కంపేట శివారు అడవుల్లో అన్వేషణ కొనసాగించారు. గ్రామశివారులో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ తో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కోనేరు ప్రాంతంలో చిరుత ఆనవాళ్ళు కనబడినట్లు ఫారెస్ట్ అధికారులు పేర్కొన్నారు.ఈ క్రమంలో సోమవారం రాత్రి నుండి ఆయా ప్రాంతంలో మూడు బృందాలు చిరుత జాడకోసం అన్వేషణ కొనసాగిస్తున్నామన్నారు. అటవీ ప్రాంతంలోనే చిరుతపులి ఉండిఉంటుందని అటవీ అధికారులు నిర్ధారించారు. ట్రాప్ కెమెరాల ద్వారా సెర్చింగ్ చేయిస్తామన్నారు. ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు చేపట్టారు. రైతులు, కార్మికులను పంట చేలకు, అటవీ మార్గాల్లోకి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.చిరుతపులి నుంచి కాపాడు కొనెందుకు గుంపులుగా వెళ్లాలని అన్నారు.చిరుతజాడ కోసం అన్వేషణ కొనసాగిస్తామన్నారు. ఇదిలా ఉండగా అడవులకు నిప్పు పెట్టడం వల్లే అటవీ జంతువులు రక్షణ కోసం ఇటువైపుగా వచ్చి ఉండవచ్చునని,అయితే చిరుత సూర్యోదయం సమయంలో, అలాగే సాయంత్రం సమయంలోనే బయట సంచరిస్తుందని ఆయా సమయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రతాప్,బీట్ ఆఫీసర్ ప్రవీణ్ లు పేర్కొన్నారు.

# వైభవంగా జమదగ్ని,రేణుక ఎల్లమ్మ కల్యాణ వేడుకలు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల కేంద్రంలో గత సంవత్సరం నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి ఆలయంలో రేణుక ఎల్లమ్మ, జమదగ్ని కల్యాణ వేడుకలు కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.ఈ మేరకు ముందుగా ఎల్లమ్మ తల్లికి మైలలు తీయుట,బియ్యం సుంకు, కళ్యాణం, నాగవెల్లి కార్యక్రమాలు కౌండిన్య గౌడ సంఘం సభ్యులు నిర్వహించారు.సత్యన బోన ఎదుర్కోళ్ళు, కార్యక్రమంతో ఎల్లమ్మ మారు పండగ వేడుకలు ముగిసాయి.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గౌడ సంఘం సభ్యులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు ఎల్లాగౌడ్, పుట్ట నరసాగౌడ్, మల్లగౌడ్, నటరాజ్ గౌడ్,కేసరి రవిగౌడ్,పుట్ట అశోక్ గౌడ్, ప్రభాకర్ గౌడ్,ఆర్ స్వామిగౌడ్, వంగ వెంకట్, స్వామి గౌడ్, తదితరులు ఉన్నారు.

# గుత్ప జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా ఫేర్వెల్ పార్టీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





గుత్ప జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దృపత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా 2024 - 25 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు పాఠశాల ఆధ్వర్యంలో వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అంతేకాకుండా పదవ తరగతి వరకు ఈ పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకున్న సందర్భాలను విద్యార్థులు ఈ వేడుకల్లో పంచుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దృపత్ కుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కష్టపడి చదువుకున్న విద్యను ఈ వార్షిక పరీక్షల్లో మరింత కష్టపడి చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అంతేకాకుండా అత్యున్నత చదువులను అభ్యసించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం గిరిరాజ్, సాయినాథ్, శ్రీనివాస్, నరేష్, సుజాత, సరిత, సుధాకర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాదు జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి లో హెగ్డేవార్ స్మృతి వనాన్ని భవనం నిర్మాణాన్ని పరిశీలించేందుకు వెళుతున్న బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ ఎడపల్లి మండలానికి మంగళవారం విచ్చేశారు.ఈ మేరకు ఆయనను ఎడపల్లి మండల బిజెపి శాఖ తరపున సన్మానం చేసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని బహుకరించారు.నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభివృద్ధిని,అరెస్సెస్ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,బిజెపి పార్టీ ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్,జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్,శివచైతన్య,బూత్ అధ్యక్షులు కంజరి ప్రదీప్ కుమార్,కట్కం అరుణ్, నాయకులు ప్యాట గంగాధర్, మల్లెపూల నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గత రెండురోజులుగా కొనసాగుతున్న రేణుక ఎల్లమ్మ మారు పండగ కార్యక్రమం నేటితో ముగియనుంది.ఈక్రమంలో ఉదయం ఎడపల్లి మండలానికి చెందిన బిజెపి నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మల్లెపూల శ్రీనివాస్ తోపాటు శ్రేణులు మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్నారు.

TIMES OF VARTHA (19-03-2025)MADK_times of varha main (13-2).qxd 3/19/2025 8:44 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పుచ్చకాయ సాగులో మెళకువలు పాటించాలి

## చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-





పుచ్చకాయ పంట సాగులో మెలకులు పాటించి, మంచి దిగుబడి సాధించాలని చెన్నూరు ఏడిఏ బానోతు ప్రసాద్ తెలిపారు. మండలంలోని ఊరు మందమర్రి శివారులో బురుదగూడెంకు చెందిన యువరైతు చరణ్ సాగు చేస్తున్న పుచ్చకాయ క్షేత్రాన్ని చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి, సయిండ్ల కనకరాజులతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పుచ్చకాయ విత్తనం వేయక ముందు బాగా దుక్కి చేసి బాగా ఆగిన పశువుల ఎరువు వేసుకోవాలని, ఆరు ఇంచుల ఎత్తులో బెడ్లు తయారు చేసుకోవాలని, సమతుల ఎరువుల విధానాన్ని పాటించాలని, సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని,రసం పీల్చు పురుగుల నివారణకు డైనోట్ ఫురాన్ వంటి మందులు ఎకరానికి 100 గ్రాములు, ముఖ్యంగా కలుపు లేకుండా చేసి సూక్ష్మ దాతు లోప నివారణకు ఫార్ములా 4 వంటి మందులు రెండు మూడు సార్లు అందించాలని సూచించారు.పుచ్చలో బోరాన్ లోపం ఎక్కువగా ఉంటుందని,బోరాన్ లోపం వలన కాయలు వంకర టింకరలుగా ఏర్పడి పగిలి పోయి నాణ్యత దెబ్బతింటుందని తెలిపారు. ఈ లోప నివారణకు బోరాన్ 2గ్రాములు లీటరు నీటికి కలిపి రెండు మూడు దఫాలు పై పాటుగా పిచికారీ చేసుకోవాలని సూచించారు.తదనంతరం సండ్రోన్ పల్లి రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో,రైతులు పంట మార్పిడి చేయాలని,ఆయిల్ పామ్ సాగుకై మొగ్గు చూపాలని, ఇది ఒక్కసారి నాటితే ముప్పై సంవత్సరాల వరకు పంటనిస్తుందని,మొదటి నాలుగు సంవత్సరాలు అంతర పంటలుగా పత్తి,పప్పు ధాన్యాల వంటివి సాగు చేసుకొని అదనపు ఆదాయం పొందవచ్చునని, నాలుగో సంవత్సరం నుండి ప్రతి ఎకరాలో రెండు టన్నులతో మొదలైన దిగుబడి ఐదు ఆరు సంవత్సరాల్లో పది టన్నులకు చేరి, దాదాపు రెండు లక్షల నికర ఆదాయాన్ని ఇస్తుందని, ప్రభుత్వ సబ్సిడీ సైతం ఉంటుందని వివరించారు.అదే విదంగా పొలాలు,చెండ్లలో విద్యుత్తు హై టెన్షన్ లైన్ క్రింద వ్యవసాయ వ్యర్థాలను కాల్చరాదని,ఆయిల్ పామ్ సాగు చేయరాదని సూచించారు. ఈకార్యక్రమంలో మండల పరిధిలోని సారంగపల్లి, పొన్నారం,మామిడిగట్టు, చిర్రకుంట, ఆదిల్ పేట్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

## గాయాలతో బయటపడ్డ స్నేహితురాలు



టైమ్స్ ఆఫ్ వార్త భిక్కనూరు :

నిజామాబాద్ నుండి హైదరాబాద్ కు బైక్ పై వెళు తుండగా, అదుపు తప్పి బైక్ డివైడర్ ను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, స్నేహితురాలు గాయపడిన సంఘటన మంగళవారం భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామ శివారులోని హైవేపై చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే. హైదరాబాద్ కు చెందిన ఆనెం అనంత్ (23),స్నేహితురాలు సంజన ను తన బైక్ పై ఎక్కించుకొని నిజామాబాద్ నుండి బైక్ పై హైదరాబాద్ కు ప్రయాణమయ్యారు. మార్గమధ్యలో కామారెడ్డి జిల్లా జంగంపల్లి గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో అనంత్ స్పాట్ డెడ్ కాగా,వెనకాల కూర్చున్న తన స్నేహి తురాలు సంజన తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను కామారెడ్డి జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# తహసీల్దార్ కు ఘనంగా వీడ్కోలు



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో మంగళవారం తహసీల్దార్ సతీష్ రెడ్డి కు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా,తహసీల్దార్‌కు శాలువా కప్పి, ఉత్తమ సేవలు అందించినందుకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ,తహసీల్దార్ ఉంటూ, నిస్వార్థంగా సేవలు అందించారని కొనియాడారు. వారి కార్యదక్షత, అంకితభావం, ప్రజల పట్ల వారికున్న శ్రద్ధను ప్రశంసించారు. తహసీల్దార్ మాట్లాడుతూ, తన పదవీ కాలంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సేవ చేయడం తన బాధ్యత అని, భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.ఈ కార్యక్రమం లో గాంధారి సొసైటీ చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, బాలవంత్ రావు,మేడిపల్లి సర్పంచ్ నారాయణ,షిండే నితీష్ పాటిల్ పాల్గొన్నారు

# పాఠశాలకు ప్రింటర్ వితరణ



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని పోతంగల్ కలాన్ లో ఉన్నత పాఠశాలకు 20,000 రూపాయల విలువచేసే ప్రింటర్ను బహూకరించిన వేల్పుల గీత..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జీవశాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తూ స్పౌజ్ బదిలీలలో భాగంగా నిజామాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లిన సందర్భంలో గీతా మేడంకు నేడు పాఠశాలలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చ ంగా ప్రధానోపాధ్యాయులు గన్నమనేని రంగారావు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్సులో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ పద్ధతిలో అద్భుతమైన బోధనను అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి సహకరించిన గీత మేడం గారు బదిలీపై వెళ్లడం పాఠశాలకు లోటుగా ఉందని,సొంత జిల్లాకు వెళ్లినందుకు ఆనందపడుతున్నామని, బదిలీపై వెళ్తున్న సందర్భంలో కూడా పాఠశాలకు ప్రింటర్ లేదని ప్రింటర్ బహకరించిన వారి మంచి గుణానికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ వడ్ల బాలరాజ్,విట్టల్ రెడ్డి, చైర్మన్ మహిపాల్ రెడ్డి మేడంను సన్మానించి అభినందనలు తెలియ జేశారు.అనంతరం బదిలీపై వెళ్లిన మేడంకు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు ఘనంగా సన్మానించారు...

# ప్రమాదవశత్తు చెరువులో పడి మహిళా మృతి



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన చిన్నోళ్ల సత్యవ్వ (45) వృత్తి వ్యవసాయం మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు ఊర చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి బట్టలు ఉతుకుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి ఈత రాక నీటిలో మునిగి ఊపిరి ఆడక మరణించింది మృతురాలి భర్త అయినా చిన్నోళ్ల బాలరాజు ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు వివరించారు

# సమస్యల వలయంలో ఎస్సీ కాలనీ



## నరకయాతన అనుభవిస్తున్న కాలనీవాసులు

## దళితవాడపై వివక్షేందుకు...?

## స్థానిక సమస్యలపై సిపిఎం బస్తీ బాట

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ఒకటవ వార్డు ఎస్సీ కాలనీ పై అధికారుల, ప్రజాప్రతినిధుల వివక్షతో కాలనీవాసులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు, మురుగు కాలువ, దోమల సమస్యలతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలోని ఒకటవ వార్డు, యాపల్, కేకే 2 ఎస్సీ కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై బస్తీబాట కార్యక్రమంలో భాగంగా సిపిఎం కమిటీ సభ్యులు కాలనీలో పర్యటించారు. ఈ పర్యటనలో అక్కడ నివాసం ఉంటున్న నిరుపేదలను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాలనీలో మురుగునీరు పోవడానికి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగు నీరంతా ఎక్కడికక్కడ నిలువ ఉండడంతో విపరీతమైన దోమలు పెరిగి, ప్రజలు నరకాయాతన అనుభవిస్తున్నారన్నారు. అదే విధంగా కాలనీలో రోడ్డు సౌకర్యం సైతం లేదని తెలిపారు. ప్రజలు మురికి కూపంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు ఎన్ని దరఖాస్తుల పెట్టుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం లేదని తెలిపారు. విరిగిపడతాయో ఏఈ కి ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. 50 కుటుంబాలు నివాసం ఉంటున్న కాలనీలో చాలామంది అర్హులైన పేదలకు రేషన్ కార్డు లేదని, ఒంటరి మహిళలకు పెన్షన్ మంజూరు కావడం లేదన్నారు. అదేవిధంగా కేకే 2 ఓసి కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ లేక సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు దళిత వాడ అని వివక్ష చూపించకుండా,వీరికి కనీస సౌకర్యాలను కల్పించి,డిమాండ్ చేశారు.లేని పక్షంలో సమస్యలు పరిష్కారానికి నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# అరుణ్ సింగ్ కు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం

## ప్రస్తుతం రైల్వే ఉద్యోగిగా కొనసాగుతున్న అరుణ్ సింగ్

## బాబాయ్ ల స్ఫూర్తితో ఉద్యోగాల సాధింపు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జెరూప్ల అరుణ్ సింగ్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించాడు. బాన్సువాడ ప్రాంతంలోని మహమ్మద్ నగర్ కు చెందిన అరుణ్ సింగ్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల సిఎస్ఐ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్నాడు. అనంతరం ఇంటర్మీడియట్ బైపిసి ఉత్తీర్ణత సాధించాడు. అదే కళాశాలలో డిగ్రీ బిఎస్సి బిజెడ్సి సెకండియర్ పూర్తి చేసిన అనంతరం తిరిగి ఫైనల్ ఇయర్ చదువును బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్తి చేశాడు. అంతేకాకుండా ఈయన బి.ఎడ్, ఎమ్ఎడ్, పీజీ వంటి ఉన్నత చదువులను సైతం పూర్తి చేసుకున్నాడు. అయితే 2017 సంవత్సరంలో రైల్వే శాఖలో ట్రాక్మెన్ 4 ఉద్యోగిగా విజయవాడ డివిజన్లో చేరాడు. అనంతరం సికింద్రాబాద్ డివిజన్లో 2018 సంవత్సరంలో జహీరాబాద్ కు బదిలీ అయ్యాడు. అక్కడి నుంచి 2019 సంవత్సరంలో ఆర్మూర్, అనంతరం 2021 సంవత్సరంలో ట్రాక్మెన్ 3 పదోన్నతి పొందాడు. తదనంతరం 2024 సంవత్సరంలో ట్రాక్మెన్ 2 గా పదోన్నతి పొందాడు. ఇదిలా ఉండగా 2022 డిసెంబర్ లో వెలువడిన నోటిఫికేషన్ ద్వారా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ పరీక్షకు 2024 జూన్ లో హాజరు కాగా ఇటీవల తాజాగా వెలువడిన ఫలితాలలో ఆయన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగాన్ని సాధించాడు. అయితే ఈయన బాబాయిలు పాండురంగ నాయక్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆర్టిఏ లో పనిచేసే రిటైర్డ్ అయ్యారు. అదేవిధంగా మరో బాబాయ్ రవీందర్ నాయక్ సబ్ రిజిస్టర్ గా కొనసాగుతున్నారు. వీరిరువురి స్ఫూర్తితో అరుణ్ సింగ్ ప్రభుత్వ ఉద్యోగం వేటను కొనసాగించాడు. ఆయన కష్టానికి తగిన ఫలితం ఈ విధంగా దక్కిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అరుణ్ సింగ్ వదిన అయినా కవిత ప్రస్తుతం గుత్పా జిల్లా పరిషత్ హై స్కూల్లో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. అరుణ్ సింగ్ ఏడవ తరగతి నుంచి ఆమె వద్ద ఉండి చదువుకోవడమే కాకుండా ఆమె ప్రోత్సాహం తనకు ఎంతో దోహదపడిందని సంతోషం వ్యక్తం చేశారు. అంతేకాకుండా తోటి స్నేహితుల సైతం చదువు విషయంలో ఉద్యోగం విషయంలో ప్రోత్సహించి సహకరించారని అరుణ్ సింగ్ తెలిపారు.

# ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

## ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

టైమ్స్ అఫ్ వార్త - గాంధారి





గాంధారి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటున్న 111 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను డి.ఇ.ఓ రాజు గారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య అందజేశారు. చదువుకునే విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో ప్రణాళిక ప్రకారం చదివి తమ తమ గమ్యాలను చేరి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని డీ.ఈ.ఓ రాజు తెలిపారు. మండల కేంద్రంలో దాదాపు 4 00 మంది విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి చదువుకుంటున్నారని పట్టుదలతో చదివి ప్రశాంతంగా పరీక్షలను రాసినప్పుడే 100% ఫలితం ఇవ్వడానికి ఆస్కారం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రంగా వెంకటేశ్వర్ గౌడ్, కుమారస్వామి, పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు ప్రకాష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీతాయిపల్లి లో శ్రీ అఖండ హరినామ సప్తహ ఐదోవ వార్షికోత్సవం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోని సీతాయిపల్లి గ్రామంలో దొండో పరిత్ దాదా గారి ఆశిసులతో ప్రతి ఏటా హనుమాన్ మందిరం వద్ద శ్రీ అఖండ హరినామ సప్తహ కార్యక్రమం లక్ష్మణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు అఖండ హరినామ సప్త హ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు. ఈ సప్తహ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి మహారాజులు పాల్గొంటారు. మరియు గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొని భగవంతుని నామస్మరణతో భజన కార్యక్రమం ప్రవచనాలు ఆలకిస్తూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహిళలు ప్రతిరోజు ఏడు రోజులపాటు ఇంటినీ శుద్ధం సాన్పు అలుకూత చేసుకుని ప్రతిరోజు నియమంతో ఉంటారు. (17/03/2025 )నుండి (24/03/2025)వరకు సప్తహ కార్యక్రమం కొనసాగుతుంది.ఆఖరి రోజు అనగా (24/03/2025 )నాడు గోపాల కాలువలు ఊరు అందరూ కలిసి నిండు బిందెలతో కొత్త బట్టలు ధరించి భగవంతుని నామస్మరణ ప్రవచనాలు ఆలకిస్తు ఊర్లో ఊరేగింపు చేసి హనుమాన్ మందిరం వద్ద ఆధ్యాత్మిక చింతన భవంతుని విషయాలు ప్రవచనాలు తెలియజేస్తారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొంటారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇంటర్ వార్షిక పరీక్షలను సజావుగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, పరీక్షా తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో మార్చి 25 వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రంలోనికి మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ కూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, నిరంతర విద్యుత్ సరఫరా, విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) పనులను సందర్శించి, త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలోని రిజిస్టర్లను పరిశీలించి, వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా నిబంధనలకు లోబడి జారీ చేయాలని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఎంపికైన అర్హత గల లబ్దిదారులకు తహశీల్దార్ సతీష్ కుమార్ తో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించి, వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, వేసవిలో వడదెబ్బ బారిన పడకుండా పాటించ వలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం సారంగంపల్లి గ్రామంలోని నర్సరీని సందర్శించి, మొక్కల సంరక్షణ చర్యలను పరిశీలించారు. ఎండా కాలం కావడంతో మొక్కలకు సకాలంలో నీటిని అందించాలని, విత్తన అభివృద్ధి చర్యలు సక్రమంగా చేపట్టాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక చర్యలు తీసు కోవాలని, గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసి, మొక్కలకు ఎండ నుండి రక్షణ కల్పించా లన్నారు. డంపింగ్ యార్డును సందర్శించి, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి, ంపింగ్ యార్డుకు తరలించేలా అధికారులు పర్యవేక్షించాలని, తరలించిన చెత్త నుండి ఉపయోగకరమైన వ్యర్థాలను వేరు చేసి, కంపోస్ట్ షెడ్డుకు డంపింగ్ యార్డును సందర్శించి, అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతి గదులు, వంటశాల,పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరీక్షించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం



అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు ఆంగ్లంలో నైపుణ్యత పొందే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక విధానాలను అవలంభిస్తూ, విద్యా బోధన చేయాలన్నారు. విద్యార్థులను పాఠ్యాంశాలలో ప్రశ్నలు అడిగి, వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. పొన్నారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, 10వ తరగతి పూర్తి అయిన అనంతరం ఆసక్తి ఉన్న విద్యా రంగాన్ని ఎంచుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధి,కారులను ఆదేశించారు. ంతరం పొన్నారం గ్రామ పంచాయతీ, మందమర్రి మున్సిపల్ కార్యాలయాలను సందర్శించి, రిజిస్టర్లను పరిశీలించారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తే దారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ల్ఆర్ఎస్ -2020 పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులలో అర్హుల వద్ద నుండి రుసుము వసూలు చేయాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, విషయంపై ప్రజలలో అవగాహన కల్పించాలని, ఆస్తి పన్నును 100 శాతం వసూలు చేసి అభివృద్ధి దిశగా చర్యలు తీసు కోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమీషనర్ తుంగపిండి రాయ లింగు, మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, పాఠశాలల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పోరాటానికి సిపిఎం మద్దతు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి తెలిపారు. మంగళవారం నస్పూర్ లోని జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం ముందు అంగన్వాడి లు నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ సంస్థల అధిపతులపై ఉన్న ప్రేమ కనీసం పేదలకు సేవలందిస్తున్న ఐసిడిఎస్, అంగన్వాడి పై లేకపోవడం శోచనీయమన్నారు. కార్పొరేట్ సంస్థలు బ్యాంకుల వద్ద తీసుకున్న 16 లక్షల కోట్ల రూపాయల రుణాలు రద్దు చేయడం, మరోపక్క కేంద్రంలో ఐసిడిఎస్ కు నిధులు తగ్గించడం దుర్మార్గమని తెలిపారు. దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది పేదలకు సేవలందిస్తున్న ఐసిడిఎస్ సంస్థను నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఇందులో భాగంగానే జాతీయ నూతన విద్యా విధానం, రోజుకో క్రొత్త యాప్ లు తీసుకువచ్చిందని ఆరోపించారు. మోడీ బాటలోనే పయనిస్తున్న రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. లక్షలాది రూపాయల వేతనాలు ,అలవెన్స్ తీసుకుంటున్న ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు వారు చేస్తున్న పని వివరాలు, ప్రజలకు సేవలు అందిస్తున్నారా, లేదా అనే వివరాలు తెలియజేయడం కోసం వారి చుట్టూ సీసీ కెమెరాలు, ఫోన్ యాప్ లు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుమాస అశోక్, దూలం శ్రీనివాస్, సిఐటియు నాయకులు దుంపల రంజిత్ కుమార్, జి ప్రకాష్, చల్లూరి దేవదాసు, ఎం బ్రహ్మయ్య, పాయిరాల రాములు, అంగన్వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ ముందస్తు అరెస్ట్

### బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం

టైమ్స్ అప్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం సామాజిక ప్రజా ఉద్యమాలకు వేదిక అయిన ఓయూలో విద్యార్థులు నిరసన కార్య క్రమాలు రద్దు చేయడం అన్యాయం.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి దొడ్డి దారిన రావచ్చు. కానీ ఓయూ విద్యార్థులు విద్య, నిరుద్యోగ సమస్యల మీద ప్రశ్నిస్తే తప్పా విద్యా శాఖను తనదగ్గర పెట్టుకొని యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి ని రద్దు చేయాలనీ కుట్రలు మానాలని డిమాండ్ చరిస్తున్నాం 100 సంవత్సరాల యూనివర్సిటీ చరిత్రలో ఏ ముఖ్య మంత్రి కూడా ఇలా నిర్బంధాలను కొన సాగించలేదు సమాఖ్య రాష్ట్రము లో కూడా రేవంత్ రెడ్డిల ఎవరు నిర్బంధాలను విధించలేదు ముల్కి ఉద్యమాలు ,తెలంగాణ ఉద్యమాలు ,సామజిక ఉద్యమాలకు ప్రజల తరుపున మాట్లాడే గొంతుకలు ఓయూ విద్యార్థులు అలంటి విద్యార్థులను స్వేచ్ఛ హరించే సర్క్యులర్ను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం.కాంగ్రెస్ కార్యకర్తల ప్రోగ్రాంలకు అనుమతులు అవసరం లేదు కానీ సమస్యలమీద మాట్లాడితే కేసులా ?

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య భట్టి విక్రమార్క సిఫారసు మేరకు సీతంపేట గ్రామానికి చెందిన పణితి సైదమ్మకు సుమారు. 28,500/-నర్సింగిల వెంకట్రావమ్మ కు సుమారు 21,500/- రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య, మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు, మాజీ ఎంపిటిసి నారుపోగు యాకోబు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బయన శుభాస్,పోలూరి శ్రీను,నారపోగు మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కంపాటి వెంకటేశ్వర్లు, టిడిపి శాఖ అధ్యక్షులు షేక్ నాగులు, నర్సింగుల బిక్షమయ్య,చేట్టిపోగు నాగరాజు,జక్కుల వెంకటేశ్వర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## డాక్టర్ కేర్ హెూమియోపతి సహకారంతో ఉచిత వైద్య శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ కేర్ హెూమియోపతి సహకారంతో వాకర్స్ రీడింగ్ రూం ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి డాక్టర్ వినయ్ పరశురాం ఉచిత సలహాలు సందేహాలు అందించారు. అదేవిధంగా సుమారు వంద మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, దాదాపు 75 మందికి మల్టీ విటమిన్, ఒళ్ళు నొప్పులు, గ్యాస్ ట్రబుల్, సైనస్ కు సంబంధించిన మాత్రలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆకుల సత్తన్న, అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షుడు బూర్ల జ్ఞాని, కార్యదర్శి పుప్పిరెడ్డి రామిరెడ్డి, సలహాదారులు, కార్యవర్గ సభ్యులు ఎం రంగారావు, బి లక్ష్మీనారాయణ గౌడ్, గోలి మనోహర్ రావు, కెవి కృష్ణారావు, పర్వతాలు యాదవ్, గోపన్న, సంపత్ కుమార్, డాక్టర్ కేర్ హెూమియోపతి ఆసుపత్రి చైర్మన్, వైద్యులు డాక్టర్ ఏఎం రెడ్డి, మేనేజర్ నేరెళ్ల రమేష్, ఫార్మసిస్ట్ దేవేందర్ లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజీ తరువాయి)..

శాసనసభ ఎన్నికల ప్రచారంలోనే రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. 2023 ఆగస్టు 26న చేవెళ్లలో జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో మల్లికార్జున ఖర్గే కూడా స్పష్టంగా చెప్పారు. వారందరి నిర్ణయాలు, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఈరోజు నిర్ణయం తీసుకున్నాం” అని సీఎం రేవంత్ అన్నారు. 1996లో జస్టిస్ రామమచంద్రరాజు కమిషన్‌ను నియమించగా.. 1997లో ఇచ్చిన నివేదిక ఆధారంగా వర్గీకరణ చేస్తూ ఏబీసీడీ విభాగాల వారిగా జీవో 68, రోస్టర్ విధానం అమలుకు జీవో 69 ఇచ్చారని సీఎం గుర్తు చేశారు. 2000 ఏప్రిల్ 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ అమలు చేశారని, ఆ తర్వాత విషయం కోర్టులకు చేరిందని అన్నారు. “ఏపీ వర్సెస్ చెన్నయ్య కేసులో ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం 3:2 ప్రకారం తీర్పు ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణ అమలుచేయాలని కోరుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2005 డిసెంబరు-10న రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారు.

## బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆదేశాల మేరకు సదాశివ నగర్ మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను మండల అధ్యక్షుడు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సామల జనార్దన్ రెడ్డి, నర్సారెడ్డి, లింగం, ఉమర్ శ్రీమోహన్, రవి, సాయిలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడు గంగ ప్రవీణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

చర్లపల్లి రైల్వే టెర్మినల్ కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకునేందుకు ప్రతిపాదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,పిట్లం పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు గంగ ప్రవీణ్ కుమార్ మరియు ంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు చేసిన కృషిని ఎవరు తక్కువ చూడనందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించు కుని, వారి పేర్లను పెట్టుకున్నాం అని రాష్ట్ర పునర్విభజన తర్వాత గత పదేండ్లలో ఈ ప్రక్రియ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని పేర్కొన్నారు..ఆయన సేవలను గుర్తించి పేరు పెట్టుకునేందుకు ప్రతిపాదించిన ముఖ్యమంత్రి మాటలను స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామానికి చెందిన గుడిసె సతీష్ యాదవ్ (24) విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. మంగళవారం ఉదయం పొలానికి మందు కొట్టడానికి వెళ్లారు. మందులో నీళ్లు కలపడానికి నీళ్ల కోసం బావిలో దిగగా కరెంటు వైర్ కట్ అయి నీళ్లలో ఉండడంతో నీళ్ల ద్వారా కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అందరితో కలుపు గోరుగా ఉండే అతను చిన్న వయసులోనే మృతి చెందడం పట్ల బంధువులు, మిత్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. సతీష్ మృతితో గ్రామంలో విషాదాచాయలు అనుము కున్నాయి. మృతుని భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన కడమంచి రాములు (26) ఉదయం కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు పాత చెరువులో పడి మృతి చెందినట్లు స్సై రంజిత్ తెలిపారు. తండ్రి సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## శ్రీ బాబు సింగ్ మహారాజ్‌కు ఘన స్వాగతం



టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని వెంకటాపూర్ తాండ లో 21వ వార్షికోత్సవముకు సందర్భంగా పౌర దేవి పిఠదీ పతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ విచ్చేసిన శుభ సందర్భంగా ఆయన కు గ్రామ ప్రజలు మరియు ఉమ్మడి జిల్లా ల భక్తులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మహారాజ్ ఘన స్వాగతం పలికారు. అనంతరం మహారాజ్ ఆలయంలో ఉన్న శ్రీ జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ కు ప్రతేక పూజలు జరిపి అగ్ని హెూమం నిర్వహించారు.(అల్ ఇండియా బంజారా సేవ సంఘము అధ్యక్షుడు )ఆలయ చైర్మన్ బధ్య నాయక్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం నేటి తో ముగుస్తుందని కావున ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని మహారాజ్ ఆశీర్వాదం తీసుకోవాలని ఆయన సూచించారు

since 2007
ట్రైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
19-03-2025


# మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులు అందజేత

ట్రైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో మంగళవారం ఉన్నత చదువులు చదువుతున్న కార్మికుడి ఇరువురు పిల్లలకు ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ మెరిట్ స్కాలర్ షిప్ చెక్కులను అందజేశారు. ఏరియాలోని కేకే ఓసిపి లో ఈపి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న నూనె సాంబయ్య కుమార్తె నూనె పావని సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ 4వ సంవత్సరం చదువుతుండగా ఆమెకి 10 వేల రూపాయల మెరిట్ స్కాలర్ షిప్ చెక్కును, అదేవిధంగా మరో కుమార్తె నూనె జనని కర్ణాటక సూరత్కల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా ఆమెకు సైతం 10వేల రూపాయల మెరిట్ స్కాలర్ షిప్ చెక్కును విద్యార్థినీల తండ్రి నూనె సాంబయ్యకు అందజేశారు. అనంతరం ఏరియా జీఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఉన్నత చదువులు చదువుతున్న ఉద్యోగుల పిల్లలు ప్రోత్సహించేందుకు సింగరేణి సంస్థ మెరిట్ స్కాలర్ షిప్ ను అందజేస్తుందని తెలిపారు. ఈసందర్భంగా తమ పిల్లలను ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించినందుకు విద్యార్థినీల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా



అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగం, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ట్రైమ్స్ ఆఫ్ వార్త

చిన్న గూడూరు మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలతో అలరించారు. అనంతరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించడం, పరీక్ష విధానం, మెళకువలపై హెచ్ఎం ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులుఎం ఏ రహేమాన్, సుగునాకర్, వెంకట రామనర్సయ్య, అర్జీ సతీష్ రెడ్డి జెట్టి వెంకన్న జక్కినాగేశ్వర్, రఘుపతి, విమలదేవి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉద్యోగ ధర్మాన్ని పాటించాలి



ట్రైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో ఉద్యోగం పొందిన నూతన కార్మికులు క్రమశిక్షణతో తమ ఉద్యోగ ధర్మాన్ని పాటించాలని సింగరేణి ఏరియా జీఎం జి దేవేందర్ సూచించారు.మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో 40 మంది మెడికల్ ఇన్ వాలిడేషన్ కార్మికుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఏరియాలో ఇప్పటివరకు 1972 మంది వారసులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని ప్రదేశాలు, పని సమయాలు భిన్నంగా ఉంటాయన్నారు.విధులకు గైర్హాజరైతే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశము ఉందని సూచించారు. కష్టపడి పని చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్,సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, రియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏరియా డివైపిఎం సత్య బోస్, పర్సనల్ విభాగ కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

ట్రైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ , రాజేశ్వరి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అందజేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్



కాంపల్లి శంకర్, రాజేశ్వరి లు మాట్లాడుతూ, ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరించి, అన్నదానంతో తృప్తి పరుచుద్దామని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ అని తెలిపారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్,సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ,డి మధుకర్,సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్,దాతలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

ట్రైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పూర్వన్ష్ వర్మ పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ మరోమారు తన మానవత్వాన్ని చాటుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న మల్లేష్ కుటుంబానికి మంగళవారం ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 8 వేల రూపాయల విలువగల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ పట్టణ అధ్యక్షుడు నందిపాట రాజు మాట్లాడుతూ, పట్టణానికి చెందిన మహేష్ డ్రైవర్ గా పని చేస్తూ, తన కుటుంబాన్ని పోషించుకుంటుండగా, రోడ్డు ప్రమాదాన్ని గురై, గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా, సొసైటీ ఆధ్వర్యంలో మల్లేష్ కుటుంబానికి పూర్వన్ష్ వర్మ పుట్టినరోజు సందర్భంగా 8 వేల రూపాయల నిత్యవసరకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎవరైనా తమ పుట్టిన, పెళ్లి రోజుల వేడుకల సందర్భంగా సొసైటీకి సమాచారం అందించినట్లయితే, వారి వంతుగా తామే పేద ప్రజలకు సహాయం అందజేస్తామని తెలిపారు. మల్లేష్ కుటుంబానికి సహాయం చేసేందుకు అండగా నిలిచిన పూర్వన్ష వర్మ కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఎండి జావిద్ పాషా, గోపాల్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## కేఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ



ట్రైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రస్ట్ సభ్యుడు కల్వకుంట్ల సందీప్ రావు జన్మదినం సందర్భంగా పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు రామకృష్ణాపూర్ లో ట్రస్టు ఆధ్వర్యంలో నాలుగు గ్రామాల యువకులకు క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం సందీప్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ, ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎనగందుల సత్యనారాయణ, జంజీరాల వెంకటేష్, రాము, బచ్చలి ప్రవీణ్, కుర్రే శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చిన్నారికి ప్రముఖులు ఆశీర్వచనాలు .



ట్రైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన ఆలస్యం బసవయ్య, నాగమణి దంపతుల మనవడు అన్నప్రాసన సందర్భంగా పలువురు ప్రముఖులు చిన్నారికి ఆశీర్వచనాలు అందజేశారు. అందజేసిన వారిలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, గిరధావర్లు రఘు ,జయకృష్ణ, మండల నాయకులు అంబటి వెంకటేశ్వరరావు,మడుపల్లి భాస్కర్, కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, వంకాయలపాటి సత్యనారాయణ, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు లింగం రాంబాబు, చిట్టూరి నరేష్, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,తోటకూరి ప్రగతి , జ్యోతి రత్నం ,డాక్టర్ వేణుమాధవ్ , ఓర్సు వీరభద్రం ,వంగూరి రమేష్, కాంద్ర పిచ్చయ్య, బొర్రా ప్రసాద్, నల్లమోతు శేషగిరి ,యలముడి శ్రీనివాసరావు, సిరివెరి సైదులు, మునుకుంట్ల సుబ్బారావు, రౌతు అప్పారావు,స్వామినేని బాబురావు, ఏటుకూరి రవి,మద్దినేని వెంకటేశ్వరరావు, నెల్లూరు రమేష్, ఎల్లంపల్లి అప్పారావు,ఆలస్యం శ్రీనివాసరావు , నెల్లూరు రమేష్, మదన్,ఆలస్యం రవి, తోటకూరి వెంకట నరసయ్య,ఆలస్యం శంకర్, అంబటి శరత్, బండి పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు .

## ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

ఇనుకుళ్ళ నాగసురారెడ్డి .



ట్రైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుకుళ్ళ నాగ సూరారెడ్డి పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. మంగళవారం పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో పందిళ్ళపల్లి ఉన్నత పాఠశాల కు ఘనమైన చరిత్ర ఉందని కొనియాడారు. ఎంతోమంది విద్యార్థులు పందిళ్ళపల్లి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదిగారని తెలియజేశారు. పరీక్షలు రాయనున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ట్రైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జిల్లాలో చేపట్టిన మెటీరియల్ కంపోనెంట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, డిప్యూటీ ఈఈ లు, ఏఈఈ లతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద 43 కోట్ల రూపాయల వ్యయంతో మెటీరియల్ కంపోనెంట్ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, ఇప్పటి వరకు 22 కోట్ల రూపాయల పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో సిసి రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడీ కేంద్ర భవనాలు, పాఠశాలల ప్రహరీగోడలు, పశువుల పాకలు, మేకల షెడ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు తదితర పనులు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2050 పనులు మంజూరు కాగా ఇప్పటి వరకు 1617 పనులు పూర్తి చేయడం జరిగిందని, మిగతా పనులను మార్చి 20 లోగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడులు పంపిణీ చేసిన ఇమ్మడి శివ



ట్రైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామానికి చెందిన ఇమ్మడి శివ నాగులవంచ గ్రామంలో గల మూడు పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న తుది పరీక్షలకు సన్నద్ధమైన విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు సరిపడా సామాగ్రిని అందజేయడం జరిగింది .ఇమ్మడి శివ మాట్లాడుతూ త్వరలో పరీక్షలు రాయబోతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా ఉన్నత చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.కార్యక్రమంలో నాగులవంచ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు,నాగులంచ ప్రభుత్వ పాఠశాల, ఆదర్శ ఉన్నత పాఠశాల, గ్లోబల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ఆఫీస్ వద్ద కొనసాగుతున్న నిరవధిక దీక్షలు.



ట్రైమ్స్ అఫ్ వార్త చింతకాని

ఎంఎస్పి మండల ఉపఅధ్యక్షులు కోమ్ము జాన్ రాజు అధ్యక్షతన జరిగిన దీక్షలో భాగంగారవీంద్ర, కట్ట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెడుతున్న ఎస్సీ వర్గీకరణ బిల్లులో వందకు వందశాతం 59 కులాలకు న్యాయం జరిగే విధంగానే బిల్లును చట్టం చేయాలని, ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లు అమలయ్యాకనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, గ్రూప్ 1 లో ఉన్న పంబాల, మన్యపు కులాలను గ్రూపు 3లో చేర్చాలని, మాదిగలకు రావలసిన వాటాల్లో 1% తగ్గిన ఊరుకునేది లేదని, ఇప్పటికే నష్టపోయిన కులాలకు మళ్లీ నష్టం చేకూర్చేలా బిల్లు పెట్టొద్దని, అసెంబ్లీ సాక్షిగా స్వార్థపు రాజకీయాలకు తెర లేపద్దని డిమాండ్ చేశారు.కృష్ణమాదిగ సూచించిన లోపాలను పరిగణలోకి తీసుకొని వర్గీకరణ చట్టాన్ని రూపొందించాలని లేనిచో కృష్ణమాదిగ ఇచ్చే ఏ పిలుపుకైనా జాతీయ మొత్తం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్ మాదిగ, అధికార ప్రతినిధి చాట్ల రాజేష్ మాదిగ, విద్యార్థి నాయకుడు గుండ్ల రాంబాబు మాదిగ ఎమ్మెస్పీ మండల అధికార ప్రతినిధి జొన్నలగడ్డ పుల్లారావు మాదిగ, డక్కల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు అంతోటి రమేష్, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు చాట్ల కోటేశ్వరరావు, గుండ్ల ప్రవీణ్, ఏసు పోగు భాను తదితరులు పాల్గొన్నారు.

## గనిని సందర్శించిన ఏజెంట్ రాంబాబు

ట్రైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియా కేకే గ్రూప్ ఏజెంట్ గా బాధ్యతలు చేపట్టిన రాంబాబు నేడు ఏరియాలోని కాసీపేట 1 గనిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు గని మేనేజర్ భూ శంకరయ్య, రక్షణాధికారి నిఖిల్ అయ్యార్ లు ఘన స్వాగతం పలికి, శాలువతో ఘనంగా సన్మానించి, మొక్కను బహు కరించారు. ఈ సందర్భంగా ఏజెంట్ రాంబాబు మాట్లాడుతూ, కాసీపేట అధికారుల, ఉద్యోగులకు ఉత్పత్తి, రక్షణ, సంక్షేమంపై దృష్టి సారిస్తానని, కార్మికుల ఆత్మీయతను మర్చిపోలేనని తెలిపారు. ఈకార్యక్రమంలో గని పిట్ ఇంజనీర్ మధుకర్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్, సర్వేయర్ ప్రభాకర్, సిబ్బంది ఖాన్, రాజ్ కుమార్, ఇంజనీర్ రామకృష్ణ, బన్న లక్ష్మణ్ దాస్ లు పాల్గొన్నారు.సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి )రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు ఏజెంట్ రాంబాబు ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, బ్రాంచ్ ఇంచార్జ్ చిప్ప నరసయ్య, ఉపాధ్యక్షులు బియ్యాల వెంకటస్వామి, నాయకులు జాడి పోశం, రాజేందర్, అశోక్,రంజిత్,రాజన్న,రవి,ంపత్ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
19-03-2025


# ఆరువేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

**నిరుద్యోగ యువతకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



ఐనవోలు,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు. ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.6 వేల కోట్లు నిరుద్యోగ యువతకు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని అందుకే నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కింద రాజీవ్ యువ వికాసం పథకం తెచ్చి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, రూ.6 వేల కోట్లతో చేపట్టనున్న ఈ పథకం ద్వారా 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల నిరుద్యోగులకు లబ్ధి చేకూరనుందన్నారు. ఒక్కో లబ్ధిదారునికి రూ.4 లక్షల వరకు ఋణం మంజూరు చేయనున్నారని, 60 నుండి 80 శాతం వరకు రాయితీతో ఈ ఋణాలను మంజూరు చేయనున్నారని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎత్తున నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, సురేఖ, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య, మండల యూత్ అధ్యక్షులు సుదీర్, రాకేష్ రెడ్డి, సునీల్, భాస్కర్, రాజు, రవి, సమ్మయ్య, సతీష్, కుమారస్వామి, రహీం పాషా, సాంబయ్య, శ్రీనివాస్, మహేందర్, మొగిలి, ప్రశాంత్, జనార్ధన్, ఉత్తమ్ కుమార్, జగన్, అరవింద్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్‌కే దక్కింది

- **30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్నాం**
- **ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**
- **ఎస్సీ వర్గీకరణ బిల్లు తీసుకువచ్చిన ప్రభుత్వానికి అభినందనలు**

వర్ధన్నపేట,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం ఎస్సీ వర్గీకరణ పై అసెంబ్లీలో జరిగిన చర్చలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్నామని, అనాదిగా తమ జాతులు ఊరికి చివర ఉండేవని, 40 ఏళ్లుగా రావణకాష్టంలా ఉన్న సమస్యలకు ఈ బిల్లుతో పరిష్కారం లభిస్తుందన్నారు. గ్రామాల్లో ఇంకా ఎస్సీ, ఎస్టీ ల పట్ల వివక్ష పోలేదని తెలిపారు. దేశమంతా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ జోడో యాత్రలో డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోరుకున్న వాళ్లు మాలలకు వ్యతిరేకం కాదన్నారు. మాలల కోసం బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించాలనీ కోరారని, ఎస్సీ వర్గీకరణలో ఉప కులాలకు తగిన న్యాయం జరిగే విధంగా మరల ఒకసారి పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణతో అందరికీ సమన్యాయం జరిగే విధంగా కృషి చేస్తారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువచ్చిన ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

# నూతన రేషన్ కార్డులు జారీ తరువాతనే యువ వికాస్ పథకాన్ని ప్రారంభించాలి

**గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త – చంద్రుగొండ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిన్న అమలులో తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పేరిట నిజమైన అర్హులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని గిరిజన విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మూడ్ బాలాజీ నాయక్ , బీజేపీ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్ లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం లో రేషన్ కార్డు విషయం లో కొత్తగా పెళ్లి చేసుకున్న జంట వాళ్ళ తల్లి దండ్రుల పాత రేషన్ కార్డు లో పేరు లేకపోతేనే కొత్త రేషన్ కార్డులు వస్తాయి అనగానే అందరూ పాత రేషన్ కార్డు లో వాళ్ళ పేర్లను డిలీట్ చేసుకున్నారు, ఇప్పటి వరకు నూతన రేషన్ కార్డు విషయం లో ప్రభుత్వం నుంచి ఎలాంటి చలనం లేదు ,ఇప్పుడు రేషన్ కార్డు లేకుండా రాజీవ్ యువ కిరణం అప్లికేషన్ అయితలేదు కానీ మాటలు మాత్రం కోటలు దాటుతున్నాయి అని మండి పడ్డారు. దాదాపు 80 శాతం చదువుకున్నా నిరుద్యోగ యువకులు అందరూ పెళ్లి చేసుకొని నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారు ఇప్పుడేమో రాజీవ్ యువ కిరణం అప్లికేషన్ రేషన్ కార్డు లేకుండా మొదటి లోనే రిజెక్ట్ ఐతుంది రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన రేషన్ కార్డు జారీ చేసిన తరువాతనే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ను తీసుకురావాలి లేకపోతే నిజమైన అర్హులుకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఇలా తలా తోక లేకుండా పథకాలు పెట్టి ప్రజలను, నిరుద్యోగులను ,యువకులను మభ్యపెట్టే కార్యక్రమం మానుకోవాలని సూచించారు ఇలానే జరిగితే త్వరలోనే విద్యార్థి సంఘం నాయకులను ,పార్టీ నేతలు అందరితో జిల్లాల వ్యాప్తంగా ధర్నాలు , రాస్తారోకోలు తప్పవని హెచ్చరించారు.

# గుడిమేట్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

టైమ్స్ అఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలంలోని గుడిమేట్ గ్రామంలో మంగళవారం గౌరవనీయులైన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశానుసారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు గుడిమెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ల భోజరావు అందజేశారు.ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాపూరావు,యూత్ అధ్యక్షులు రాజు, మాదరావు, చిన్న సాయిలు,రమేష్,మధుకర్ రావు,ఆనందరావు,ఉదయ్ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం..

**కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లకు అసెంబ్లీ లో ఆమోదింప చేయటం చారిత్రాత్మక ఘట్టం**



టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి

మాదిగల ఆత్మగౌరవాన్ని చట్టబద్ధత కల్పించిన సీఎం రేవంత్, మంత్రులు దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, పోతన ప్రమోద్ కుమార్, దర్గాహి హరిప్రసాద్, పడిగల ప్రదీప్, బిఎస్పీ సీనియర్ నాయకులు బట్టు రామ చంద్రయ్య లతో పాటు అనేకమంది పార్టీ నాయకులు పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు..ప్రజా పాలన పిలుపు ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని, దేశ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే ల పిలుపుమేరకు నాలుగు దశాబ్దాల అనంతరం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ ను ఆమోదింపజేస్తూ నిర్ణయం తీసుకోవడంతో అన్ని వర్గాల ప్రజలు పండుగ వాతావరణంలో పాలాభిషేకాలు చేస్తున్నారని, గతంలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కల కలలు నిజమవుతున్నాయని తంగాలపల్లి రవికుమార్ అన్నారు.మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకంచేసి బాణాసంచాలు కాల్చి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ ఎస్సీ వర్గీకరణ మరోవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణనను నిర్వహించి.. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు..ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరించారు..అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తగినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు..ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్ర ఓభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు..

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

రాయపర్తి,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



విద్యార్థులు జీవితంలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, పరీక్షల సమయంలో ఆందోళనకు ఒత్తిడికి గురికావద్దని అప్పుడే విజయం వైపుగా పయనిస్తామని ఈసిజీ ట్రైనర్స్ శివప్రసాద్, దిలీప్ లు సూచించారు. మంగళవారం రాయపర్తి మండలంలోని కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం, తిర్మాలయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ సీబీఐ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ చైర్మన్ జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈసిజీ ట్రైనర్స్ శివప్రసాద్, దిలీప్ లు మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్.శారదా, సుధాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి




రాయపర్తి,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

దుర్గమ్మ తల్లి ఉత్సవాల్లో మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. రాయపర్తి మండల కేంద్రంలోని గుబ్బెట తండాలో మంగళవారం నిర్వహించిన దుర్గమ్మ తల్లి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్... నగదు, సెల్ ఫోన్లు స్వాధీనం...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి




పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి ఆరుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసిన ఘటన ఎడపల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి చోటు చేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఎడపల్లిమండల కేంద్రంలో ఓ పాత ఇంట్లో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సోమవారం రాత్రి పోలీసులు సిబ్బందితో దాడి నిర్వహించగా ఆరుగురు పేకాటరాయుళ్లను పట్టుకోవడం జరిగిందన్నారు.వారి వద్ద నుండి పేకాట ముక్కలు,రూ.15,780 నగదు,6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.పేకాటపై సమాచారం తమకు అందించాలని, వారి పేర్లు గొప్యంగా ఉ ంచుతామని, పేకాట ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామన్నారు.

# రాజీవ్ యువవికాసంతో యువతకు ఉపాధి అవకాశాలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌటుప్పల జనార్ధన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు, అలాగే ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్‌ల ద్వారా 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి..రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి హర్షం వ్యక్తపరిచారు. మంగళవారం ఆయన చౌటుప్పల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాడు భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసి నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయడమే గాక తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు జనార్దన్ రెడ్డి వెల్లడించారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు, రాష్ట్ర మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగ జనార్దన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు కుట్ర పన్నుతున్న కేటీఆర్

**కేటీఆర్...నీ ఫాం హౌజ్ లీలలన్నీ బయటపెడతాం**

**టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



హైదరాబాద్,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలు చేస్తూ కుట్రలకు తెర లేపుతున్నాడని, అలాంటి వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మాజీమంత్రి కేటీఆర్ అధికారమదంతో జన్వాడ ఫాం హౌజ్ లో నడిపించిన అక్రమ వ్యవహారాలన్ని త్వరలోనే ప్రజల ముందు బయటపెడతామని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. కేటీఆర్ శని, ఆదివారాల్లో ఫాం హౌజ్ లో విచ్చలవిడిగా సాగించిన లీలలు, ప్రైవేట్ జెట్ విమానాల్లో చేసిన విహార యాత్రల వివరాలన్ని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మంచి పేరు తెచ్చుకోవడాన్ని జీర్ణించుకోలేని కేటీఆర్ బ్లాక్ మెయిలింగ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అధికారం కోల్పోయిన కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నపుడు కేటీఆర్ చేసిన అవినీతి వ్యవహారాలతో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ ను శంకరగిరిమాన్యాలు పట్టించారని, అయినా ఇంకా బుద్ధి తెచ్చుకోవడం లేదన్నారు. కేంద్రంలో బీజేపీ కూడా కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తూ కాలం వెల్లదీస్తున్నదనీ, అదేవిధంగా తెలంగాణలో కూడా కేటీఆర్ ఒక వాట్సప్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకొని నిత్యం అసత్యాలను వల్లెవేస్తున్నాడని బండి సుధాకర్ విమర్శించారు. కేటీఆర్ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేస్తున్నాడని, కేటీఆర్ కు త్వరలోనే గుణపాఠం తప్పదని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ బుద్ధి తెచ్చుకొని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని బండి సుధాకర్ గౌడ్ డిమాండ్ చేశారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
బుధవారం,
19-03-2025
8

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

**ఇల్లంద ప్రభుత్వ పాఠశాల హెచ్ ఎం విజయ**

వర్ధన్నపేట,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:





విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రధాన ఉపాధ్యాయురాలు విజయ విద్యార్థులకు సూచిం చారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ ఎం విజయ ముఖ్య అతిథిగా పాల్గొని, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రద్ధగా చదివి, మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ, వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని, ఉద్వేగానికి గురయ్యారు. అనంతరం కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ కిషోర్ కుమార్ తన తల్లి కి.శే.ఆదేపు మణెమ్మ జ్ఞాపకార్థంగా పాఠశాలకు పోడియం ను బహుకరించారు. వారిని హెచ్ ఎం విజయ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కృష్ణ, సుజాత, శరవణ్, శ్రీనివాస్, కిషోర్, అంజయ్య, హాసన్ అలీ, సీతారాంరెడ్డి, మమత, మాధవి, ఉమాదేవి, శోభారాణి, పీడీ భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం తెచ్చే విద్యారంగ సంస్కరణలు దేశానికి ప్రమాదకరం

**రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిది**

**కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి**

**యూజీసీ నూతన ముసాయిదాతో ప్రైవేటీకరణ దిశగా విశ్వవిద్యాలయాలు**

**కేయూలో పి.డి.ఎస్.యు. విద్యార్థుల ర్యాలీ, యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు**




కేయూ,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

బీజేపీ ప్రభుత్వం విద్యారంగం, విశ్వవిద్యాలయాల్లో తీసుకువచ్చే సంస్కరణలు దేశ సమైక్య స్ఫూర్తికి, లౌకిక వ్యవస్థ మనుగడకు, ప్రజల ఐక్యతకు, దేశ అభివృద్ధికి ప్రమాదకరంగా మారుతున్నదని కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి అన్నారు. మంగళవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కేయూ లైబ్రరీ నుండి రెండవ గేటు వరకు భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కామర్స్ సెమినార్ హాల్ లో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అధ్యక్షతన యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ప్రొఫెసర్ వై.వెంకయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం విద్యారంగ నిర్వహణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన అధికారాలను కాలరాసే హక్కు కేంద్రానికెక్కడిదని ప్రశ్నించారు.? దేశ అభివృద్ధి, సమాజ పురోభివృద్ధి ధ్యేయంగా విద్య రంగంలో సంస్కరణలు తీసుకురావాల్సిన మోడీ ప్రభుత్వం, దేశంలో మతోన్మాద అభివృద్ధి, పెట్టుబడిదారుల ప్రయోజనాలే ధ్యేయంగా సంస్కరణలకు పూనుకోవటం చాలా దుర్మార్గమన్నారు. దేశంలోని విద్యావేత్తలు, మేధావులు ప్రజాస్వామిక వాదులు, వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు, సూచనలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో నూతన జాతీయ విద్యా విధానం-2020, యూజీసీ నూతన ముసాయిదా 2025 తీసుకు వచ్చిందని తీవ్రంగా ఆక్షేపించారు. దేశంలో, రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు సరిపడా నిధులు కేటాయించకుండా, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వతంగా భర్తీ చేయకుండా విశ్వ విద్యాలయాలను పూర్తి సంక్షోభంలోకి నెట్టి వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్ లను నియమించే అధికారం గవర్నర్లకు అప్పగించడం రాజ్యాంగానికి విరుద్ధమని, ఎలాంటి బోధనా అనుభవం లేని వారిని సైతం వైస్ ఛాన్సలర్ లుగా నియమించుకోవచ్చుననే నిబంధనను ముసాయిదాలో చేర్చడం అంటేనే భవిష్యత్తులో ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ పెట్టుబడిదారులకు యూనివర్సిటీలను అప్పగించే కుట్ర కోణం దాగి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యల వలన విశ్వవిద్యాలయాల మనుగడ, స్వయం ప్రతిపత్తి ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. పి.డి.ఎస్.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోల మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశంలో మనువాద రాజ్య స్థాపనలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను, విశ్వవిద్యాలయాలను ప్రైవేటీకరిస్తూ, దళిత,



గిరిజన, బహుజన వర్గాల విద్య, ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలకు గండి కొడుతున్నదనే విషయాన్ని నేటి విద్యార్థి, యువత గ్రహించాలన్నారు. పాలకులు అనుసరించే విద్యారంగ వ్యతిరేక సంస్కరణలపై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాస్వామికవాదులు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు, భాస్కర్, ఎర్ర అఖిల్, నరేందర్, సాయి, సహాయ కార్యదర్శులు వెంకటేష్, సంధ్య, రాకేష్, సురేష్, కోశాధికారి మహేందర్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, రాష్ట్ర నాయకులు పి.అనూష, కేయూ అధ్యక్షులు బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్య, గణేష్, యాదగిరి, వంశీ, వినయ్, శ్రీజ, సాధన, మల్లేష్, చారి, పెరియార్, శేఖర్ తదితరులున్నారు.

## రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు కొత్త పంట ఋణాలు మంజూరు చేయాలి

**డిపాజిట్లు, రుణాల రికవరిపై దృష్టి సారించాలి**

**గడువులోగా లక్ష్యాలను సాధించాలి**

**తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



వర్ధన్నపేట,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

మున్సిపాలిటీ లోని డిసిసిబి బ్యాంక్ లో రాయపర్తి, నందనం, ఐనవోలు, వర్ధన్నపేట సొసైటీలు, ఐనవోలు, వర్ధన్నపేట డీసీసీబీ బ్యాంకుల మేనేజర్లు, నోడల్ అధికారులు, సొసైటీ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట ఋణాలు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో పంట రుణమాఫీ కానీ రైతుల ఖాతాలు మెరుగు పరిచి వారికి మాఫీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న ఋణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేయాలని, బ్యాంకు లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని సృష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, డిపాజిట్లు బంగారు రుణాలపై దృషిసారిస్తూ బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో నోడల్ అధికారినీ ఏజీఏం గొట్టం స్రవంతి, బ్రాంచ్ మేనేజర్లు సమత, శ్రావణ్, బద్రునాయక్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు, వర్ధన్నపేట, రాయపర్తి పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా, రామచంద్ర రెడ్డి, సొసైటీ సీఈఓలు వెంకటయ్య, యాదగిరి, సంపత్, సోమయ్య, సిబ్బంది సురేష్, సమ్మయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే రాజీవ్ యువ వికాస పథకం

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



వర్ధన్నపేట,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకానికి శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ అన్నారు. రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతకు లక్ష నుండి మూడు లక్షల వరకు రుణాల కోసం రూ.6000 కోట్లు కేటాయించినందుకు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత చేసిననందుకుగాను వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూల్ల రవి ఆధ్వర్యంలో మంగళవారం వర్ధన్నపేట మండలం కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి، టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్، మంత్రి వర్గం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్ హాజరయ్యారు. మొదటగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి، మంత్రివర్గం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, సీనియర్ నాయకులు అప్సర్ పాషా, భూక్య కీమా, సుజాత, మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్, సీనియర్ నాయకులు కొండేటి బాలకృష్ణ, రవీందర్ రెడ్డి, మరుపట్ల సాయి కుమార్, గుంటి కుమారస్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య, మండల కార్యదర్శి కొండేటి మధుకర్, పులి శ్రీనివాస్, పాక సుజాత, చిదముల్ల భాస్కర్, సంకినేని గంగరాజు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..

పర్వతగిరి,18మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



పర్వతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్.నాగరాజు చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని స్వయం ఉపాధి పొందుటకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు రూ.6000 వేల కోట్ల రాయితీ రుణాలు ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని, ఈ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే నాగరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కల్లెడ గ్రామ పార్టీ అధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, జూలపెల్లి సురేందర్ రావు, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, బొట్ల వీరస్వామి, ఎండి సర్వర్, సుల్తానా, రావుల రాజు, మోహన్, బొట్ల వెంకన్న, ముక్కెర సుధాకర్, వంగ సాయి, రంజిత్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తి సమస్యలు, అభివృద్ధి పై దృష్టి పెట్టండి

**బండి రమేష్ని కలసిన దీన్ దయాల్ నగర్ బస్తీ అసోసియేషన్స్ సభ్యులు..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఫతేనగర్ డివిజన్ పరిధిలో దీన్ దయాల్ నగర్ బస్తీ అసోసియేషన్స్ జరిగిన ఎన్నికల లో నూతన అధ్యక్షుడిగా విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా హరిప్రసాద్, స్థానిక ప్రజలు అధిక మెజారిటీతో గెలిపించారు. ఈ సందర్భంగా అసోసియేషన్స్ సభ్యులు కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కలిసి ఆశీర్వచనాలు తీసుకోవడం జరిగినది. వారితో బండి రమేష్ బస్తి సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి దీన్ దయాల్ నగర్ ను మంచిగా తీర్చిదిద్దాలని బస్తి వారి అందరితో సమైక్యంగా కలిసి ఉండాలని బండి రమేష్ , సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గోవింద్ ,శివా చౌదరి, రమణ, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## కొడుకుని కోల్పోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



124 డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న ఎమ్.డి మహబూబ్ పెద్ద కుమారుడు సమీర్ (25 సంవత్సరాలు) ఈ నెల 11 వ తేదీన కారులో వెళ్తుండగా సంగారెడ్డి ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చింతిస్తూ మహబూబ్ కుటుంబ సభ్యులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఆక్సిడెంట్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పరిధికి రావడంతో కార్పొరేటర్ సీఐ కి ఫోన్ చేసి ఆక్సిడెంట్ వివరాలు తెలుసుకున్నారు. చిన్న వయస్సులో వ్యాపారంలో కోటి రూపాయల వరకు కుటుంబానికి సంపాదించిపెట్టిన చెట్టంత కొడుకు పోయి బాధపడుతున్న సమీర్ అమ్మా నాన్నలకు, తమ్ముడు, చెల్లికి కార్పొరేటర్ ధైర్యం చెప్పి. ఎల్లప్పుడూ మీకు ఏ ఆపదవచ్చినా నేనున్నానని ధైర్యం చెప్పారు. కాలనీ ప్రెసిడెంట్ గుడ్ల శ్రీనివాస్, రవి, ధనుంజయ, మల్లేష్, బాలాజీ నాయక్, బాలు నాయక్, శ్రీనివాస్, రంజిత్, రమేష్ తదితరులున్నారు.

## కూకట్ పల్లి డిపోలో ఎండాకాలం దృష్ట్యా ఉద్యోగులకు మజ్జిగ పంపిణి

**ప్రారంభించిన డిపో మేనేజర్ హరి..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వేసవి కాలం, ఉష్ణో గ్రతలు రోజు రోజు కు పెరుగుతున్న నేపథ్యంలో, కూకట్ పల్లి బస్ డిపోలో చల్లటి మజ్జిగను డిపో మేనేజర్ డి.హరి, చేతుల మీదుగా, డ్రైవర్ లకు, కండక్టర్ లకు, డిపో కార్మికుల కు ప్రతి రోజు మజ్జిగ పంపిణి కార్యక్రమం ను డిపో మేనేజర్ హరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ హరి మాట్లాడుతూ, ఎండాకాలం దృష్ట్యా, ఈ మజ్జిగ పంపిణి కార్యక్రమం ఎండాకాలం పూర్తియ్యేవరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డిపో మేనేజర్ డి.హరి, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, మెకానికల్ఇంజినీరింగ్ రాజేశ్వరి, వెల్ఫర్ కమిటీ లక్ష్మి శ్రీనివాస్, డిపో ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
19-03-2025


# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి..

**ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం**

**కమిటీ లను బలోపేతం చేద్దాం: బత్తిని సుమన్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**మండల ప్రజలకు ఎల్ల వేళల అందుబాటులో ఉంటాం:**

**మణికంఠ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**రాష్ట్ర వ్యాప్తంగా ఐఎన్టియుసి ఫెడరేషన్ కమిటిల ఎన్నిక**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న సంఘటిత ఆసంఘటిత కార్మికుల సమస్య పరిష్కారనికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం తెలిపారు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మసాయి పేటాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ కార్మికుడికి అన్యాయం జరిగినా వెంటనే స్పందించి వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని,ఎప్పుడైతే ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘం పని చేస్తుందో అక్కడ సంఘం బలోపేతం అవుతుందని ఆ మార్గంలో ఏ నాయకుడు పనిచేస్తాడో వారికి ప్రజా బలం ఎల్లవేళలా ఉ ంటుందని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మణికంఠ మాట్లాడుతూ సంఘ నిర్మాణమే మనకు బలమైన శక్తి అని కావున ఐక్యతను పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి ఐఎన్టియుసి పెడరేషన్ కమిటీ లను బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమిటీల ఏర్పాటుకు కార్మిక సోదరులు ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం వారి ఆధ్వర్యంలో ఐఎన్టియుసి ఫెడరేషన్ మండల కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది. మసాయిపేట మండల అధ్యక్షునిగా యెషం బాలేష్ యాదవ్, ఉపాధ్యక్షునిగా దొంతి శంకర్, పత్తి నరేష్ లను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యుసి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ నాగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లు వీరన్న కృష్ణారెడ్డి, చెరుకు సిద్ధిరాములు గౌడ్, మండలం, గ్రామాల మాజీ సర్పంచ్ లు గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



## అల్లా దయతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి

**ఓల్డ్ బోయిన్ పల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్పల్లి లోని బడే మసీదు వద్ద ఇఫ్తార్ విందు కార్యక్రమంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ..ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, శంబిపూర్ రాజు కార్పొరేటర్లు నరసింహ యాదవ్ , జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు బాబురావు, తూము శ్రవణ్ కుమార్, బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీమణులు కటిక ఉపవాస దీక్షలు ఉండి అల్లాహ్ ను స్మరించుకుంటూ ఈ విధంగా ఇఫ్తార్ విందు చేసుకోవడం.. ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అల్లా దయతో అందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉంటూ తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కృష్ణారావు...ఇహా కాసుకో!

**మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజల ముందు కొన్ని విషయాలు చెబుతున్నాను. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు చేసిన మోసాలను గురించి కాంగ్రెస్ పార్టీ ఒక్కొక్కటిగా బయట పెట్టే కార్యక్రమాలను చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, ఆదేశించిన పలు అంశాలకు సంబంధించి పూర్తి ఆధారాలతో నేను బట్ట బయలు చేయబోతున్నాను. ఎమ్మెల్యే చేసిన మోసాలు చూస్తే...కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు అంటే ముఖ్యంగా ఆయనకు ఓటు వేసి గెలిపించిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



మండలంలోని పెద్దమల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మరియు బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు కామారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలనిఆయన సూచించారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు పేరు తేవాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి,ఇటిక్యాల బాగా రెడ్డి,సురేందర్ రెడ్డి,వడ్ల శ్రీనివాస్,విటల్ రెడ్డి, తిప్పని ఇస్తారి, నట లింగం,మన్నె శ్రీనివాస్,డాక్టర్ దేవరాజ్,పాఠశాల ఉ పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలి...

**జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి వినతి.. జగదీశ్వర్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ పరిధిలోని కాలనీలలో అభివృద్ధి పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డిని వారి కార్యాలయంలో కలవడం జరిగింది. శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో, ఇంచార్జి మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు నేతృత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి పనులు చెప్పటడం జరిగుతుందని, శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ముఖ్యంగా హఫీజ్ పెట్, మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సరైన లైట్లు లేనందువల్ల పాదచారులు,వాహనదారులు రాత్రి పూట చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు,ముఖ్యంగా చాలా ప్రాంతాల్లో ప్రజలు కనెక్టింగ్ రోడు నిర్మాణం చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**ఏ ఐ ఎస్ బి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్.....**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ఉమ్మడి నిజామాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఈ నెల 21వ తేదీన పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు ఉ న్నందున విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కొన్ని ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యలు విద్యార్థులకు చివరి పరీక్షలు ఉన్నందున వారికి కొన్ని ప్రైవెట్ విద్యాసంస్థలు ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని,వారు బోర్డు పరీక్షలకు పుస్తకాలపై ఏకగ్రతతో చదవలేక మానసికంగా ఇబ్బం దులు పడుతున్నారని అలాంటి ప్రైవెట్ విద్యాసంస్థల యాజమాన్యలపై మండల విద్యాధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు ఎవరు కూడా భయబ్రాంతులకు గురికావద్దని అఖిల భారత విద్యార్థి బ్లాక్ విద్యార్థి సంఘానికి తెలియజేయాలనీ అలాంటి వారికీ ఏ ఐ ఎస్ బి అండగా ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నాడు అమ్మవారి భక్తుడు గొల్ల నాని ఎసాయిలు వారి ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వితరణ మహోత్సవాన్ని చేపట్టారు. అంతకుముందు అమ్మవారికి జలాభిషేకం, పంచామృత అభిషేకం చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి, ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి హారతులు ఇచ్చారు. మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం పల్లెకి సేవ ,భజన చేపట్టారు. అన్నప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ ప్రతినిధులు పూలమాల, శాలువా, జ్ఞా పి క తో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. విశ్వపాలిని జగన్మాత ఆశీస్సులు ఎల్లవేళలా వారిపై, వారి కుటుంబ సభ్యులపై ఉండాలని అమ్మను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం, ప్రతినిధులు బాసం కాశీనాథ్, నరేష్, శ్రీనివాస తో పాటు కాలనీ మహిళలు, అమ్మవారి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రాష్ట్ర శాసనసభ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ సభ ఆమోదం తెలపడంతో బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు కాలేక్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ,కార్యకర్తలు, నాయకులు, తదితరులు ,పాల్గొన్నారు.

## సీతాయిపల్లిలో శ్రీ అఖండ హరినామ సప్తహ ఐదోవ వార్షికోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోని సీతాయిపల్లి గ్రామంలో దొండో పరిత్ దాదా ఆశిసులతో ప్రతి ఏటా హనుమాన్ మందిరం వద్ద శ్రీ అఖండ హరినామ సప్తహ కార్యక్రమం లక్ష్మణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు అఖండ హరినామ సప్త హ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారు. ఈ సప్తహ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి మహారాజులు పాల్గొంటారు. గ్రామ ప్రజలు పెద్దలు చిన్నలు వివిధ గ్రామాల భక్తులు పాల్గొని భగవంతుని నామస్మరణతో భజన కార్యక్రమం ప్రవచనాలు ఆలకిస్తూ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహిళలు ప్రతిరోజు ఏడు రోజులపాటు ఇంటినీ శుద్ధం సాన్పు అలుకూత చేసుకుని ప్రతిరోజు నియమంతో ఉంటారు. (17/03/2025 )నుండి (24/03/2025)వరకు సప్తహ కార్యక్రమం కొనసాగుతుంది. ఆఖరి రోజు అనగా (24/03/2025 )నాడు గోపాల కాలువలు ఊరు అందరూ కలిసి నిండు బిందెలతో కొత్త బట్టలు ధరించి భగవంతుని నామస్మరణ ప్రవచనాలు ఆలకిస్తు ఊర్లో ఊరేగింపు చేసి హనుమాన్ మందిరం వద్ద ఆధ్యాత్మిక చింతన భవంతుని విషయాలు ప్రవచనాలు తెలియజేస్తారు. అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొంటారు.



## హెడ్గేవార్ జన్మస్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర సంఘటన మంత్రి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ జన్మించిన రెంజల్ మండలంలోని కందకుర్తిలో బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న స్మృతి వనం పనులను పరిశీలించారు. అలాగే కేశవ స్మృతి మందిరం, స్కందాలయం రామ మందిరం సందర్శించారు. రామమం దిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హెడ్గేవార్ స్మృతి వనాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్ కందకుర్తి కి చెందిన వ్యక్తి కావడం ఇక్కడి ప్రజలు చేసుకొన్న అదృష్టం అని అన్నారు. హెడ్గేవార్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని,ఆర్ఎస్ఎస్ ను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను రెంజల్ బిజెపి శాఖఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట సైదా రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బస్వ లక్ష్మీనర్సయ్య,మండల అధ్యక్షుడు గోపికృష్ణ, సంతోష్, ఈర్ల రాజు, ప్రసాద్,రంజిత్,దేవోల్ల గోవింద్, తదితరులు ఉన్నారు.

## పాలాభిషేకం మహోత్సవంలో పాల్గొన్న ఏడవ వాడు బీసీ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం రాష్ట్ర శాసనసభ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ సభ ఆమోదం తెలపడంతో బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బాన్సువాడ సొసైటీ అధ్యక్షుడు ఎరవాల కృష్ణారెడ్డి తో పాటు ఏడో వాడు మాజీ కౌన్సిలర్ ఉప్పరి గారి సరిత నర్సు గౌండ తో పాటు బీసీ సంఘం నాయకులు వారాల రమేష్, శంకర్, డాక్టర్ సాయికుమార్ తోపాటు తదితరులు ,పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999